అందమునకు. నాణ్యతకు. సింగార్ నగల నే! వాడండి! కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రజిస్టర్డు) H.O. మచిలీపట్నం (A.P.)

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 311

ఉత్సంలూ గ్రభ్రాతిగాంచినవి!
నారసింహలేహ్యం ఐదిసరసాయనకాక్ష బలహీనతహరించి బలమును రక్షించి పుష్టిని, దాతు వృద్ధిని కలిగించును. డబ్బి 4.50
అజీర్ణము గడ్డనాయువు, తులబద్ధకము పారిరిని కాలిరచనము పుష్టిగా కలిగించును డబ్బి 1.75 రాజాపుష్పలేహ్యం
గంధకరసాయనం సత్తునపక్షతిన నయగాక పయబడినది. రిక్షమంగా ఆరోగ్యమునిచ్చు పాదుల్యపాదులు పుట్టు పుట్టు గర్భబంధము నష్టమేహము నగాను డబ్బి 3.50
అన్నిటికి పోస్టేజి అవసరము - పెద్ద కాటలాగు ఉచితము. పరుగుల్లు లేకపోటి పంపబడు యిచ్చబడును.
వి.శి.వి. అంబుకో ఆయుర్వేద సమాజం పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

విజయవాడ, మంగళవారం 13—2—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

దేశ విచ్ఛిన్న శక్తుల పునర్విజృంభణ పట్ల రాష్ట్రపతి ఆందోళన

ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న అరాచకచర్యల అణచివేతకు ప్రభుత్వ నిశ్చయం

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో డా॥ జాకీర్ హుసేన్ ప్రసంగం

భాషా విధానం అమలులో తలఎత్తే చిక్కులను సమరసంగా పరిష్కరించుకోవచ్చునని సూచన: జాతీయ సమస్యలపై ప్రతిపక్షాలతో చర్చలకు ప్రభుత్వ సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ప్రాంతీయ, లేదా భాష, లేదా మతం పేరుతో దేశంలో విచ్ఛిన్నకర శక్తులు, సంఘటనలు, దౌర్జన్యాలు తిరిగి చెలరేగుచుండటం పట్ల రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ ఆందోళనను వ్యక్తం చేశారు.

రాష్ట్రపతి నేడు పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ విచ్ఛిన్నకర శక్తుల అణచివేతకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ప్రకటించారు.

వీధులలో దౌర్జన్యపూరితమైన ఆందోళనలు జరగడం వల్ల ప్రజాస్వామ్య విధానం బలహీనం కావుతుందనీ, జాతీయ వ్యక్తిత్వ పునాదులు దెబ్బతినగలవనీ, తార్కిక చర్చ, నచ్చజెప్పడం ద్వారాల మాత్రమే ప్రజాస్వామ్య విధానం పని చేయగలదనీ రాష్ట్రపతి హెచ్చరించారు.



పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ చేసిన తొలి ప్రసంగానికి సభ్యులు బల్లలు చరిచారు.

లోకసభ సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాష్ట్రపతి పక్కన సభల సభ్యులు కూర్చున్న సెంట్రల్ హాలుకు తోడ్కొని వచ్చారు. జాతీయగీతం పఠనంతరం కాగానే, సభ్యులు లేచి నిలబడ్డారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, ప్రతిపక్షాల నాయకులు మొదటివరుసలో కూర్చున్నారు.

రాష్ట్రపతి తమ ప్రసంగాన్ని మొదట హిందీలోను, తర్వాత ఇంగ్లీషులోను చదివారు. హిందీ ప్రసంగం చదవడానికి 35 నిమిషాలు, ఇంగ్లీషు ప్రసంగం చదవడానికి 25 నిమిషాలు— మొత్తం గంటసేపు పట్టింది. డాక్టర్ రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన ఇంగ్లీషులో ప్రసంగాన్ని చదవగా, హిందీలోనికి ఆయన ప్రసంగాన్ని డాక్టర్ జాకీర్‌హుసేన్ అనువదించేవారు.

రాష్ట్రపతి ప్రసంగం పూర్తి కాగానే, సభ్యులు బల్లలను కొట్టి హర్షధ్వానాలు చేశారు. తిరిగి జాతీయ గీతాన్ని ఆలాపించారు.

తర్వాత డాక్టర్ హుసేన్ బలపై కాళీలన్నింటినీ ఒకచోట చేర్చి, తమ కళ్లజోడు మార్చుకుని, సభ్యుల కందరికి, 'నమస్తే' చెప్పి, ఉప రాష్ట్రపతి, సభాపతి వెంట రాగా సెంట్రల్ హాలు నుంచి వెళ్లిపోయారు.

భాషాసమస్యను ప్రస్తావించి, ప్రభుత్వ భాషా విధానాన్ని, కార్యక్రమాలను అమలు చేయడంలో వచ్చిన సమస్యలను పరస్పరం అవగతం చేసికొని, పర్దబాటుల్లో చేసికొనే దోరణిలో పరిశీలించాలని డాక్టర్ జకీ హుసేన్ సలహా ఇచ్చారు. ప్రభుత్వ విధానం యొక్క ప్రధాన లక్ష్యం దేశ ఐక్యతను పటిష్టం చేసి, మన ప్రజల సమైక్యతను పెంపొందించడమేనని ఆయన ప్రకటించారు.

రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతోను సహకారంతో వ్యవహరించాలనే భారత ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఇలాంటి సహకారాన్ని కేంద్రం ఆశిస్తోందన్నారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణను ప్రస్తావించి, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో యీసమస్యకు త్వరలోనే సంతృప్తికర మైన పరిష్కారం లభ్యం కాగలదనే భావిస్తున్నామన్నారు.

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలను ప్రస్తావించి, "విజ్ఞతతోను, రాజనీతిజ్ఞత"తోను వ్యవహరించగలరనే ఆశిస్తున్నామన్నారు. అందువల్ల ఉభయ దేశాలలోని కోట్లాది ప్రజల శ్రేయస్సుకు మైత్రి, అవగాహన క్రమంగా నెలకొల్పవచ్చునన్నారు.

చైనాతో సంబంధాలను ప్రస్తావించి, చైనా ప్రజలకు రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర గౌరవం, దురాక్రమణ రాహిత్యం, బలం విషయాలలో మంగోలు జోక్యం చేసికొనకపోవడం అన్న సూత్రాలపై చైనాతో సంబంధాలను యథాతథం చేసికోవాలని భారతదేశం భావి

(మిగతా 5 వ పేజీలో)



భూటాన్ రాజు డ్రుక్ గ్యాల్పో, ఆయన సోదరి శ్రీమతి ఆజిబోకి 8వ తేదీన ఢిల్లీ చేరినప్పుడు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్, ప్రధాని శ్రీమతి గాంధి, ఉప రాష్ట్రపతి గిరి, ఉప ప్రధాని మొరార్జీ దేశాయ్ వారికి పాలం విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

మోటా వాహనాల పన్ను చట్టం సవరణ

అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12: మోటారు వాహనాల పన్ను నూరుశాతం పెంచేందుకు ప్రభుత్వానికి అధికారమిచ్చే ఆంధ్రప్రదేశ్ మోటార్ వాహనాల పన్ను చట్టం సవరణ బిల్లును ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడుశాసనసభలో ప్రతిపాదించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

బెనర్జీ ఏర్పరిచే ప్రభుత్వానికి సుముద్దతు

బెంగాల్ ఐక్యసంఘటన సంసిద్ధత

కలకత్తా, ఫిబ్రవరి 12

శ్రీ శంకర్‌దాస్ బెనర్జీ నాయకత్వానగల భారత జాతీయ ప్రజాస్వామ్య సంఘటన రాష్ట్రంలో ఏర్పాటు చేయదలచిన ప్రభుత్వానికి, ఆ పార్టీ రూపొందించిన సప్త సూత్రకార్యక్రమం అమలు జరిగినంతకాలం, అవకాశం యిచ్చి చూడడానికి బెంగాల్ బామపక్షాల ఐక్యసంఘటన సంసిద్ధతను ప్రకటించింది.

కొత్త పార్టీ ఏర్పాటు అనంతరం శ్రీ బెనర్జీ నిన్న వ్రాసిన లేఖకు నేడు పంపిన ప్రత్యుత్తరంలో ఐక్యసంఘటన నాయకుడు శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఈ విషయాన్ని వెల్లడించారు.

భారత జాతీయ ప్రజాస్వామ్య సంఘం కార్యక్రమంలో ఈ క్రింది ఏడు అంశాలు ఉన్నాయి : 1. శాసనోల్లంఘనం ఉద్యమం సందర్భంలోను, పి.డి. చట్టం క్రిందను అరెస్టు చేయబడిన రాజకీయ ఖైదీలందరి విడుదల 2. 144వ సెక్షన్ క్రింద జారీచేసిన నిషేధాజ్ఞల ఉపసంహరణ 3. ఆహారపదార్థాలు సరసమైన ధరలకు న్యాయమార్గంగా పంపిణీ అయ్యేటట్లు చూడడం, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలను నిరోధించడానికి ప్రయత్నించటం 4. అన్నిస్థాయిలలో అవినీతిని నిర్మూలించడానికి ప్రయత్నించడం. 5. అత్యవసర వస్తువులు సరసమైన ధరలకు సప్లయి అయ్యేటట్లు చూడడం, అక్రమ తొలగింపులనుంచి రైతులను రక్షించడం, మిగులు భూములను, బీళ్లను భూమిలేని రైతులకు పంచిపెట్టడానికి చర్యలు తీసుకొనడం, ఋణాలకోసం సహాయ గ్రాంట్లను మంజూరుచేయడానికి తగిన శాసనాన్ని చేయడం. 6. రిటెంచిమెంటు లేకుండా మూసివేయబడిన అన్ని కర్మాగారాలు తెరవడం, ఉపాధి అవకాశాలను ఇలోధికం చేయడం, కార్మికుల జీవనప్రమాణాలను మెరుగుపరచడం, వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తిని పెంపొందించడానికి చర్యలు తీసుకొనడం 7. విద్యావకాశాలను మెరుగుపరచడం, విద్యార్థుల అధ్యాపకుల ఇబ్బందులను నివారించడానికి చర్యలు గైకొనడం.

నేటి ఉదయం ఇక్కడ శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ అధ్యక్షతన సమావేశమైన ఐక్యసంఘటన, శ్రీ బెనర్జీకి ప్రత్యుత్తరాన్ని పంపిన తర్వాత పరిస్థితిని పరిశీలించింది.

ప్రంట్ తన లేఖలో ఇలా పేర్కొన్నది "ప్రస్తుత అస్తవ్యస్త స్థితిని పరిష్కరించడానికి వీలుగా ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో ప్రజలు తిరిగి తమ తీర్పును ఇవ్వాలని ఐక్యసంఘటన ఇప్పటికీ భావిస్తోంది. అయితే అధికారంలో ఉన్నవారు ఈ ప్రజాస్వామ్య పద్ధతిని అనుసరించడానికి ఇంతవరకూ వ్యతిరేకించారు.

ఇలాంటి పరిస్థితిలో మీ సహచరులంతోసహా మీరు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా ఇచ్చి ప్రస్తుత ప్రభుత్వానికి పదవులను ఉపసంహరించుకొని, ఒక కార్యక్రమం ప్రాతిపదికగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదలచిన దృష్ట్యా ఆ కార్యక్రమం అమలులో ఉన్నంత కాలం, మీరు ఏర్పాటుచేసే ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి చూడడానికి ఐక్యసంఘటన సంసిద్ధమైంది.

"ఏమైనప్పటికీ సభాపతి తీర్పు మూలంగా (మేము దానితో ఏకీభవించాము) ఏర్పడిన ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతోందన్న విషయాన్ని మేము మీకు గుర్తుచేయదలచాము. అంతే కాకుండా కొత్త ప్రభుత్వము అధికారంలోకి వచ్చేముందు ఈ తీర్పుకు దానికి ఇవ్వదగిన పరిగణనను ఇవ్వవలసి ఉంది. మీరు తీసుకోదలచిన చర్యలను గవర్నర్‌కు కలుసుకోదలిస్తే, ఆయన వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని మాకు తెలియజేస్తుంటారని మేము ఆశిస్తున్నాము"

సమావేశానంతరం ఐక్యసంఘటన ఒక ప్రకటన చేస్తూ ఇటీవలి పరిణామాల అనంతరం, కూడా ఘోష్ ప్రభుత్వం బర్తరఫ్ కాలేదని కాగా ఘోష్ మంత్రివర్గం సభలోపల శాసనసభా సమావేశాన్ని ఫిబ్రవరి 14నే ఏర్పాటు చేయాలని గవర్నర్ పట్టుదలతో ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నది.

"ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లయితే దివరకు తీసుకున్న నిర్ణయం ప్రకారము అలాంటి ప్రయత్నాలను ఐక్యసంఘటన ప్రతిఘటించగలదని ప్రకటనలో స్పష్టంచేశారు. ఇందుకు అవలంబించవలసిన పద్ధతిని ఫిబ్రవరి 14న నిర్ణయించడం జరుగుతుంది.

పార్లమెంటునుంచి ప్రతిపక్షాల వాకౌట్

కాంగ్రెసేతర రాష్ట్రాలపట్ల కేంద్రం వైఖరికి నిరసన: డి ఎం కె సభ్యుల గైరుహాజరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:

నేటి ఉదయం పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్రపతి తమ ప్రసంగాన్ని ప్రారంభించగానే పి. ఎస్. పి. మినహా మిగతా వామ పక్షాలన్నీ వాకౌట్ చేశాయి.

భాషా సమస్య విషయంలో హిందీయేతర రాష్ట్రాల పట్ల కేంద్రం 'సహాయనిరాకరణ' వైఖరికి నిరసనగా డి.ఎం. కె. సభ్యులు ఈ సమావేశానికి హాజరు కాలేదు.

వామపక్షాల వాకౌట్‌కు శ్రీ హిరేన్ ముఖర్జీ (మితవాద కమ్యూ) నాయకత్వం వహించారు. ఈ వాకౌట్‌లో అతివాద కమ్యూనిస్టులు, పెక్కుమంది ఇండిపెండెంట్లు పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లోనూ, ఇతర కాంగ్రెసేతర రాష్ట్రాలలోను ఉన్న రాజకీయ పరిస్థితిని గురించి కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల కేంద్రం వైఖరిని గురించి శ్రీ ముఖర్జీ ప్రస్తావన చేయడం వినవచ్చింది.

అంతకుముందు మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇశాక్ దేశంలో ముస్లింల దుస్థితి పట్ల నిరసన తెలియజేశారు. గత 20 సంవత్సరాల కాలంలోను ఈ విషయంలో కేంద్రం ఏమిచేసిందో తెలుసుకొనగోరుతున్నామని ఆయన అన్నారు. ఈ సమస్యను ప్రస్తావించడానికిది సమయం కాదని అంటూ రాష్ట్రపతి ఆ సభ్యుణ్ణి కూర్చోవలసిందిగా కోరారు.

శ్రీ ఇశాక్ కూర్చున్న తర్వాత శ్రీ హిరేన్ ముఖర్జీ లేచి పశ్చిమబెంగాల్, బీహార్‌లలో రాజకీయ పరిణామాలపట్ల కేంద్రం గైకొంటున్న చర్యలకు నిరసన తెల్ప ప్రయత్నించారు. తాము తమ సహచరులు వాకౌట్ చేస్తున్నామని ఆ తర్వాత ఆయన ప్రకటించారు.

వాకౌట్ జరిగిన 80 మందిలోను పి.ఎస్.పి. మినహా అన్ని వామపక్షాల సభ్యులు, బంగ్లా

(మిగతా 2 వ పేజీలో)

అగ్ని ప్రమాదంలో అరుగురి మృతి

విశాఖలో దుర్ఘటన

విశాఖపట్టణం, ఫిబ్రవరి 12: నేటి మధ్యాహ్నం ఈ పట్టణంలోని పీతవాని దిబ్బ అనే మురికివాడలో అతి ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు పెద్దలు, ముగ్గురు పిల్లలు సజీవంగా దహనమయ్యారు. 400 పూరిళ్ళు దగ్ధమయ్యాయి.

—:o:—

ఉపాధ్యాయ భౌతిక కాయానికి దహన సంస్కారాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ భౌతిక కాయానికి, ఈ సాయంత్రం 7—15 గంటలకు యమునా నది ఒడ్డున నిగంబోధ్ ఘాట్‌లో దహన సంస్కారాలు జరిగాయి. చేతాది జనం దుఃఖసాగరంలో మునిగిపోయారు.

వేద పండితులు వేదోక్తంగా అంత్యక్రియలు జరుపుతున్నప్పుడు పలువురు స్త్రీ, పురుషులు పొరలిపడుతున్న దుఃఖాన్ని ఆపుకోలేక బిగ్గరగా రోదించారు.

చితికి శ్రీ ఉపాధ్యాయ జ్ఞాతి శ్రీ ప్రభుదయాల్ నిప్పు అంటించారు.

—:o:—

మాస్కో, ఫిబ్రవరి 12: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉతాంట్ నేటి ఉదయం క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్‌ను కలుసుకున్నారు. వారు వియత్నాం పై సంభాషణలు జరుపుతారని విశ్వసించబడుతున్నది.

ఉపాధ్యాయ మృతిపై దర్యాప్తు

కేంద్రానికి లోక్‌సభలో సభ్యులవిజ్ఞప్తి: మరి 4గురుప్రముఖులకు పార్లమెంటు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :

జనసంఘ్ అధ్యక్షుడు దీనదయాళ్ ఉపాధ్యాయ మరణించిన పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరపాలని నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు కోరారు.

శ్రీ ఉపాధ్యాయ మరి నలుగురు పార్లమెంటు మాజీ, ప్రస్తుత సభ్యుల మృతికి సభ సంతాపం తెలుపుతున్న సమయంలో సైవిధంగా కోరడం జరిగింది. సభ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా వాయిదాపడడానికిముందు రెండు నిమిషాలపాటు మౌనంగా నిలిచి మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించింది.

రాష్ట్రపతి ప్రసంగానంతరం రాజ్యసభ కూడా కొద్ది సేపుసమావేశమై శ్రీ ఉపాధ్యాయ, హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, డాక్టర్ ఎం. ఎస్. అనెల మృతికి సంతాపం ప్రకటించింది.

పార్లమెంటు ప్రస్తుత సభ్యులు శ్రీ చరంజిత్‌రాయ్, శ్రీ రూపనాథ్ బ్రహ్మల మృతిపట్ల కూడా సంతాపం ప్రకటించడం జరిగింది.

లోక్‌సభలో సభాపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ చరంజిత్‌రాయ్, రూపనాథ్ బ్రహ్మలు పార్లమెంట్ వ్యవహారాలలో చురుకుగా పాల్గొన్నారన్నారు.

డాక్టర్ ఆనే వృద్ధాప్యంతో పున్నప్పటికీ, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా గత లోక్‌సభ సమావేశంలో క్రమంతప్పకుండా హాజరయ్యేవారని, యువకునివలె ఉత్సాహంతో సభా

(మిగతా 5 వ పేజీలో)

రాష్ట్రంలో త్రిభాషా సూత్రం అమలు

ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థులకు ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 12 :

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రప్రభుత్వం, త్రిభాషా సూత్రాన్ని జయప్రదంగా అమలు చేస్తుందనీ, అదే విధంగా మిగిలిన రాష్ట్రాలు కూడా అమలు చేయటం ఆవశ్యకమని కేంద్రానికి నచ్చచెప్పటకు ప్రయత్నం చేయగలదనీ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థి ప్రతినిధి వర్గాలకు స్పష్టంగా తెలియజేశారు.

కేంద్ర సర్వీసులలో ఆంధ్రులకు తగిన ప్రాతినిధ్యంకోసం రాష్ట్ర ప్రభుత్వం పోరాడగలదనీ, కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలను అన్ని ప్రాంతీయ భాషల్లోను నిర్వహించబడుటకుగూడా రాష్ట్రప్రభుత్వం కృషిచేయగలదనీ ముఖ్యమంత్రి విద్యార్థి ప్రతినిధివర్గాలకు వివరించారు.

ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థి ప్రతినిధులు ముఖ్యమంత్రిని గత సాయంకాలం కలుసుకున్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు నేటి ఉదయం బోగం పేటలో ముఖ్యమంత్రిని అధికార నివాసంలో కలుసుకున్నారు.

అయితే "అవసరం అయినంతకాలం" ఇంగ్లీషును కొనసాగించేయటానికి తాము ప్రయత్నించగలమని ముఖ్యమంత్రి విద్యార్థులకు తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థి రాయబార వర్గంవారు ముఖ్యమంత్రి సమాధానంతో తాము సంతృప్తిచెందామనీ, అయితే సమాధానం ఫలితంగా ఉత్పన్నం అయే పరిస్థితిని అంతనూ దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ కార్యక్రమం గురించి తమ కార్యవర్గం నిర్ణయించగలదనీ, ముఖ్యమంత్రితో చెప్పినట్లుగా తెలుస్తోంది. కాని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులు, ముఖ్యమంత్రి హామీల పట్ల సంతృప్తి వ్యక్తం చేయలేదని తెలుస్తోంది.

విద్యార్థి నాయకులకు రాష్ట్రప్రభుత్వ విధానమును తాము వివరించామనీ, "కాని వారి అభిప్రాయాలు నిశ్చితంగాలేవు"నని ముఖ్యమంత్రి "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి తెలియజేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ముఖ్యమంత్రికి భాషాసమస్యపై తమ అభిప్రాయాలను వివరిస్తూ, తమ కోర్కెలు తీర్చబడుటకు సూచనలు పేర్కొంటూ, ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఇటీవల ఆమోదించిన అధికారభాషా సవరణచట్టం, తీర్మానం, హిందీయేతర రాష్ట్రాలలో చదువుకొన్న యువకులకు చెప్పలేనంత నష్టం కల్గించే విధంగా వుండనీ, స్వర్గీయ నెహ్రూ, శాస్త్రిల హామీలకు చట్టబద్ధత చేకూర్చాలని పైకి ఉద్దేశ్యంగా ప్రకటించబడినా, ఆ హామీలు భాషాచట్టంవలన మమ్ము అయోయస్, హిందీరాష్ట్రాలకు, హిందీయేతర రాష్ట్రాల మధ్య తీవ్రమైన

(మిగతా 5 వ పేజీలో)

భూమిశిస్తు పెంపు చట్టం అమలుపై స్టే

పెదపాడు పట్టాదారుల దరఖాస్తుపై హైకోర్టు చేజారీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 12 :

పెదపాడుకు చెందిన 200 మంది పట్టాదారులు దాఖలు చేసిన దరఖాస్తుపై, 1967 భూమిశిస్తు పెంపుదలచట్టం ప్రకారం శిస్తు వసూలును తాత్కాలికంగా నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నేడు న్యాయమూర్తి ఒ. చిన్నప్పరెడ్డి ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభకు 1967భూమిశిస్తు పెంపుదల చట్టం ఆమోదించేముందు బడిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినదనీ దరఖాస్తుదారులు తమ దరఖాస్తులో తెలిపారనీ, దీనివలన రాజ్యాంగంలో గుర్తించి పేర్కొన్నారు.

చీటికి మాటికి చిటపటలాడే చిన్నది తుదకేమన్నది?
విరసంలోనే సరసమున్నదో వెర్రినాయనా అన్నది!
విరసంలో సరసం అంటే ఏమిటి?.....
వివరం, తెలుసుకోవాలంటే.....
కౌముది వారి మహోజ్జ్వల దృశ్యకావ్యం
భార్య
చిత్రం చూడండి!

వైద్యము

హనుమాన్ మూలికా వైద్యశాల. సర్వవ్యాధులు మూలికా ప్రభావముచే నివారింపబడును. వ్యాధిని తెల్పుటా 15 N.P. ఖరు పంపిన మా సలహా అందబడుగలదు. డాక్టర్. M. L. Rao, అంజన్ స్పెషలిస్టు, గుంటూరు—2.

అమ్మకమునకు

తూ. గో. జిల్లా కొత్తపేట తాలూకా, పలివెల గ్రామంలో మాకుగల రమారమి 1 ఎకరం స్థలములోగల పెద్ద భవనము, 35 నడివయస్సులోయున్న కొబ్బరిచెట్లతో సహా మరియు కొత్తపేటలో రెండు రోడ్లకు చేరియున్న మాకుగల 0.40 సెంట్ల ఇంటి నివేశనస్థలం. వివరములకు: వాడ్రేవు వెంకటేశ్వరరావు, అడ్వొకేటు, సుబ్బారాయుడు వీధి, అమలాపురం.

భారత ప్రభుత్వము

అణుశక్తి శాఖ

మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు ఎం.ఎపిపి/సి—48/68

చెంగల్పట్టు జిల్లా, కాల్పాక్కం సమీపమున ఏడ్డు యూనిట్లకు వాటర్‌బర్నింగ్ మెకానికల్ రోడ్ నిర్మించుటకుగవర్నమెంటు, సి.పి.డబ్ల్యు.డి., రైల్వేలు, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఏజెన్సీలలో గుర్తింపబడిన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు, ప్రాజెక్టు ఇంజనీర్ (సివిల్), మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్టు, IV వంతెన్లు, 'శాస్త్రి భవన్', 35 హడోస్ రోడ్, మద్రాసు—6 వారిచే భారత అధ్యక్షుని తరపున కోరబడుచున్నవి. ధరావతు సొమ్ము: రు2500/— కాలపరిమితి: నాలుగు నెలలు. సెక్యూరిటీ డిపాజిట్ : పని విలువలో 10 శాతము. టెండరు డాక్యుమెంట్లను రు.10/—వంతున లేఖనం రూపేణా పంపి మనీ ఆర్డరుద్వారా చెల్లించి, (తిరిగి జమకరాదు) ప్రాతపూర్వకమైన అభ్యర్థన మీద 1968 ఫిబ్రవరి 14 మొదట 28 వరకు అన్ని పనిరోజులలోనూ, ప్రాజెక్టుయొక్క అకౌంట్స్ ఆఫీసరునుండి పొందవచ్చును. టెండర్లు 29—2—1968 మ. 3 గంటలవరకుస్వీకరించి అదేరోజు సా. 4 గంటలకు తెరవబడును. ఈ క్రింది జరుగబోవు పనికి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. (ఎ) పై తెలిపిన ధరావతు చెల్లించు 'సెంట్రల్ గవర్నమెంట్ అండర్ అకౌంట్ 'టి' డిపాజిట్సు అండ్ అదర్ డిపాజిట్స్ (సెంట్రల్) పార్టు II డిపాజిట్సు అండ్ బిరెంగ్ ఇంటరెస్ట్—(సి) అదర్ డిపాజిట్స్—రెమ్యూ డిపాజిట్సు— ఎర్నెస్టు మనీ అండ్ బిడ్ బాండ్ ఆఫ్ ది మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు'' అడ్జస్టబుల్ ది అకౌంటు ఆఫ్ మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు స్టేట్ బ్యాంకులో జమచేసినట్లు (బి) సి.డబ్ల్యు.డి., సి.పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్లయినట్లయితే, వారి తరఫున వెంటనే ఇచ్చిన ధరావతు బుజువు (సి) వాలిడ్ ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్.

పై కారణము తెలుపకయే ఏ టెండరును లేక అన్నింటిని నిరాకరించు హక్కు మాకున్నది కలదు.

davp—645(238)/67

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వల్లూర్ వద్ద డిపార్టుమెంట్ ప్రాజెక్టు పింగ్, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు

టెండరు నోటీసు నెం: TP/36/68

మూసరింటెండింగు ఇంజనీరు, సి.డబ్ల్యు.పి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టువారు శ్రీశైలము ప్రాజెక్టు కాంప్లెక్స్ కుడివైపున వల్లూరు వద్ద ఆంధ్రప్రదేశ్, వారికి వంపకలెను. పై పేర్కొనిన టెండరు డాకుమెంట్లు అరిదుతో పరిశీలనలోను తిరిగి యివ్వబడును. శ్రీశైలము ప్రాజెక్టు టౌన్‌షిప్‌లోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మీద పే ఆర్డర్ అకౌంట్సు ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు వారిపేర బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి, పనులు డ్రాప్సును టెండరు దరఖాస్తులో పంపుకొనగలెను. ఇతర విధములైన చెల్లింపులు లేక మనీఆర్డరులు అంగీకరించబడవు.

గమనిక: శ్రీశైలం ప్రాజెక్టు పిఫ్ ఇంజనీరువద్ద స్థానికంగ డిపాజిట్టులు రు. 50,000 వరకియుంటూ, ఆంధ్రప్రదేశ్ ఖజానాధికారులు పై పేర్కొనిన ధరావతులో 2/3 వంతు మాత్రమే చెల్లించుటకు అనుమతించబడెదరు.

(సం) ఎస్. జి. మాధవన్,
మూసరింటెండింగు ఇంజనీరు
సి.డబ్ల్యు.పి. మెకానికల్ సర్కిల్
శ్రీశైలం ప్రాజెక్టు

కారు అమ్మకము

మంచి రన్నింగ్ కండిషన్‌లో యున్న ఫోర్డ్ యాంగ్లియా (వ్యాను) అమ్మబడును. వివరములకు : శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం, పిఠాపురం (తూర్పు గోదావరి జిల్లా)కు వ్రాయగోరడమైనది. పిన్: 60.

ట్రాన్సిస్టర్లు

రు. 20/— లకే ట్రాన్సిస్టర్ కోఆపరేటివ్ పద్ధతిపై రు. 20/—లకే, ఆల్ వరల్డ్ 3 బ్యాండ్, ట్రాన్సిస్టర్ సరసమైన రేటుకు పంపబడును. మీఆర్డరు ఇంగ్లీషులో నేడే వ్రాయండి. Ceylon Traders, AP 22) Post Box 1257, Delhi-6.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 250 విలువ గల "డాల్" 3 బ్యాండ్ ఆల్‌వరల్ ట్రాన్సిస్టర్ ను నెలకు రు. 25 చెల్లించి, కొను పద్ధతిపై పొందండి. నేడే మీ ఆర్డరును మాకు పంపండి.
Dollar Corporation (APM)
Post Box 1011, Delhi-6.

సోలో మియోసలి

తపాలా పాటములు, ప్రత్యక్ష పాటములున్నూ 29 సంవత్సరముల అనుభవంగల తిరువారూర్ ఇన్‌స్టిట్యూట్, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డా. శ్రీనివాస్ DHS DEH పారిస్ డిప్లొమా జర్మనీ, స్విట్జర్లాండ్.DDR. గారిచే తయారుచేయబడినపాటములు-చాలాతక్కువధరలు. వివరాలకు: పోనిమాన్ హోమియో ఇన్‌స్టిట్యూట్, 334 తంబుచెట్టి వీధి. మద్రాసు-1

నోటీసు

నా మామగారైన లేటు శ్రీలకునూరి నేమగిరిరావునాయుడు, తన స్వార్జితపు ఆస్తి విజయవాడ, లుంబినీపేట, ఏకుములవారివీధిలో యున్న door nos: 8-15-23మరియు 8—15—26 (olinos 22 & 23) దాబాఇండ్లను ది 5-8-1962 తేదిగల వీలు నామాద్వారా నా పైనరు కుమారుడైన మాదిరెడ్డి వెంకటశివరామకృష్ణ ప్రసాదరావుకు సంక్రమింపజేసియున్నారు. పై అస్తినినాభార్య శ్రీమతి మాదిరెడ్డి వెంకటమొగిశేశ్వరినామాంబదేవి ఇరువురుదుస్సలహాలకులోనై అమ్మజూపదలచినట్లు తెలియవచ్చినది. పై అస్తిని ఎవరు క్రయము పొందినచెల్లదేరదనియు, నాచే నడుపబడుమారు డిని బాధించనేరదనియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

విజయవాడ 18.2.1968 } మాదిరెడ్డి జనార్దనరావు, పై నజరుతరపు గార్జియన్.

అణుశక్తి శాఖ

మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు నెం. ఎంఎపిపి/సి 47 68

మద్రాసు రాష్ట్రం, చెంగల్పట్టు జిల్లా, సాధురంగ పట్టణం సమీపమున ఈ క్రింది పనులు నిర్వహించుటకు సీలువేసిన టెండర్లు, ప్రాజెక్టు ఇంజనీర్ (సివిల్) మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్టు, VIవ వంతెన్లు, 'శాస్త్రి భవన్', 35, హడోస్‌రోడ్, మద్రాసు—6 వారిచే గవర్నమెంటు, సిడిబ్ల్యుడి, రైల్వేలు, ఎంఇఎస్ వగైరాలలో గుర్తింపుపొందిన కంట్రాక్టర్లనుండి భారత అధ్యక్షుని తరపున కోరబడుచున్నవి.

1. సాధురంగపట్టణంవద్ద హౌసింగ్ కాలనీ నీటిసరఫరా నిమిత్తము ఒక బరన్ రిమూవల్ ప్లాంటు సరఫరాచేసి, డెలివరి ఇచ్చి, ఎరక్షన్, కమిషనింగ్ పనులు నిర్వహించుట. ధరావతుసొమ్ము : రు. 400/—. పనిపూర్తి కావలసిన కాలము : 45రోజులు.
2. సాధురంగ పట్టణంవద్ద హౌసింగ్ కాలనీ నీటిసరఫరా నిమిత్తము క్లోరినేటింగ్ ప్లాంట్ ఒకటి సరఫరాచేసి, డెలివరి ఇచ్చి, ఎరక్షను, కమిషనింగ్ పనులు నిర్వహించుట. ధరావతు రు. 200/— పని పూర్తి కావలసిన కాలము : 45 రోజులు.

సెక్యూరిటీ డిపాజిటు : పనివిలువలో 10 శాతము. టెండరు డాక్యుమెంట్సు ఒక్కటికి రు. 5/— వంతున లేఖనం రూపేణా పనిఆర్డరుద్వారా చెల్లించి ప్రాతపూర్వకమైన అభ్యర్థనపై 23—2—68 లోగా అన్ని పనిరోజులలోను, ప్రాజెక్టుయొక్క అకౌంట్సు ఆఫీసరునుండి పొందవచ్చును. (ఈ డబ్బు తిరిగియివ్వరు). టెండర్లు 26—2—1968 మ. 3 గంటలవరకు ప్రాజెక్టు ఇంజనీరు (సివిల్) వారు స్వీకరించి అదేరోజు సా. 4 గంటలకు హాజరైన టెండరర్ల ఎదుట తెరవెడరు. ఈ క్రింది తెలిపినవి జరుగబోవుచున్నవి టెండర్లు నిరాకరించబడవచ్చును.

(ఎ) పై తెలిపిన ధరావతు సొమ్ము కేంద్రప్రభుత్వ హెడ్ ఆఫాలో "టి—డిపాజిట్సు అండ్ అడ్వాన్సెస్ (సెంట్రల్) పార్టు II—డిపాజిట్సు నాట్ బేరింగ్ ఇంటరెస్ట్—(సి)—అదర్ డిపాజిట్సు— రెమ్యూ డిపాజిట్సు—ఎర్నెస్టుమనీ డిపాజిట్సు అండ్ బిడ్ బాండ్ ఆఫ్ ది మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్టు—అడ్జస్టబుల్ టు అకౌంటెంట్ జనరల్, మద్రాస్"కు రిజర్వుబ్యాంకు లేక స్టేట్ బ్యాంకునందు జమచేసి, చలాన రసీదును టెండరును జతపరచలెడు. (బి) రాష్ట్ర పబ్లిక్‌పర్యవేక్షణ, సెంట్రల్ పబ్లిక్‌పర్యవేక్షణ శాఖ లేక సివిలిటీ ఇంజనీరింగ్ సర్టిఫికేట్‌లో గుర్తింపబడిన వారిదాలలోని కంట్రాక్టర్లయితే వారి తరఫున అర్హతను సూచించే బుజువుపత్రములు. (సి) వాలిడ్ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్.

ఏ కారణము తెలుపకయే ఏ టెండరును రాని లేక అన్నింటిని నిరాకరించుహక్కు ప్రాజెక్టు ఇంజనీర్ (సివిల్) వారికి కలదు.

davp - 645/236 /67.

ఉపాధ్యాయుకు అసెంబ్లీ జోహార్లు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిచే సంతాప తీర్మానం : అన్నివర్గాల సభ్యులశ్రద్ధాంజలి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12: భారతీయ జన సంఘం అధ్యక్షులు శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయుడు, రాష్ట్రశాసనసభ సభ్యుడు శ్రీ వెలిచాలు సీతారామయ్య (నస్పురం)గార్ల మృతికి గాఢ సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతి తెలియచేస్తూ, ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు తీర్మానాలు ఆమోదించింది.

వారి ఆత్మశాంతికి గౌరవ సభ్యులు రెండు నిముషాలపాటు నిలబడి మౌనంగా ప్రార్థన చేశారు

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు.

ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, దీనదయాల్ ఉపాధ్యాయ ఉజ్వలమైన కార్యక్రమానికి అంకితమైన వ్యక్తిఅని, వారు హత్య చేయబడ్డారో ప్రమాద వశాత్తు మరణించారో తెలియరాలేదని ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపి చర్యతీసుకోగలదని చెప్పారు.

ఆయన బ్రహ్మచారి అనీ, జనసంఘం అధ్యక్షులయ్యాక పార్టీ విధానంలో కూడా ఆయన కొంత మార్పు తెచ్చారని వారు దురదృష్టకరం పాలుగావడం ఎంతో సంతాపకరమనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సర్దార్ గౌతులచ్చన్న (స్వతంత్ర) తీర్మానాన్ని బలపరుస్తూ నిరంతరం దీక్షతో జనసంఘ పార్టీ కార్యక్రమానికి పనిచేసిన మహా వ్యక్తిఅనీ, వారి మృతి దుర్మార్గులవని ఫలితమే అయితే భారత ప్రజాస్వామ్యానికి తీరని కళంకమని, ఇది సరిగా విచారణ చేయించి నేరస్థులను శిక్షించాలని కోరారు.

శ్రీ తరిమెలనాగిరెడ్డి (అతివాద కమ్యూనిస్టు) మాట్లాడుతూ, శ్రీ ఉపాధ్యాయ తూర్పు, తన పడమర అయినా, వారి మృతికి సంతాపం తెలుపుతున్నామని వారి మృతి తమకు బాధకలిగించిందని చెప్పారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (పి. డి.ఎస్) మాట్లాడుతూ, జనసంఘానికి మార్గదర్శకులైన నాయకుని మరణం విచారకరమన్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిపిఐ కమ్యూనిస్టు), శ్రీ బుచ్చిరాయుడు (ఎస్ ఎస్ పి), శ్రీమతి ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్), శ్రీ రామారావు (జనసంఘం), శ్రీ సి. వి. కె. రావు, (ఇండి), శ్రీ వావిలాల (ఇండి), శ్రీపాలబ్రి (స్వతంత్ర పార్టీ), శ్రీ మోత వెంకట నారాయణ (కాం), శ్రీ ఉపాధ్యాయ మృతికి సంతాపం తెలుపుతూ వారి గుణగణాలను ప్రస్తుతించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గౌరవ సభ్యుల అభిప్రాయంలో ఏకీభవిస్తూ వారి మృతి హత్య అని వార్తలవల్ల అనిపిస్తున్నదని, ఆ హత్యకు కారకులెవరో ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేయించి అట్టివారిని గట్టిగా శిక్షించాలన్నారు.

అన్ని పార్టీల వారు ఈ దుర్యోగను గర్హించాలని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికీ వ్యక్తి స్వేచ్ఛ ఉన్నదన్నారు.

తర్వాత తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ వెలిచాలు సీతారామయ్య మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ సీతారామయ్య 1920 నుంచి కాంగ్రెస్ సేవకు అంకితమైన, నిష్కాలుష్యమైన, సర్వజన ఆమోదమైన నాయకుడనీ వారి మృతి సంతాపకరమనీ చెప్పారు. కాంగ్రెస్ సభ్యుడుగా వారు గుండెజబ్బుతో మరణించారని, సహకారోద్యమానికి వారు ఎనలేని సేవ చేశారన్నారు. ఆయన నిరాడంబర జీవి అనీ, మితభాషి అనీ ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ గాతుచ్చన్న మాట్లాడుతూ, శ్రీ సీతారామయ్య పట్టుదల, దీక్ష, ఉపకార స్వభావాన్ని ప్రస్తుతించారు. శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ టి. ఎస్. మూర్తి, శ్రీ బుచ్చిరాయుడు, శ్రీ రామారావు, శ్రీమతి ఈశ్వరీబాయ్, శ్రీ సి. వి. కె. రావు, శ్రీ వావిలాల, శ్రీమతి కనకమ్మ, శ్రీమతి నిమలాదేవి, శ్రీ పి. గున్నయ్య, శ్రీ వేముల కూర్మయ్య, శ్రీ అప్పిరెడ్డి భాస్కరరావు, శ్రీ కె. సోమేశ్వరరావు, శ్రీ మోత వెంకట నారాయణ ప్రభృతులు శ్రీ సీతారామయ్య త్యాగ భావాన్ని, సేవా దీక్షను ప్రస్తావిస్తూ ప్రసంగించారు.

హెచ్చు పెట్టుబడులకు అవకాశం ఇవ్వాలి

రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నర్ సూచన

బరోడా, ఫిబ్రవరి 11:—కొత్త బ్యాంకులతో ప్రభుత్వ రంగంలోని పెట్టుబడులు పెరగవలసి వుందనీ, ప్రయివేటు పెట్టుబడులకు కొంత ప్రోత్సాహం ఇవ్వగలరనీ లాభం ఆశిస్తున్నట్టు రిజర్వ్ బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ జి. వి. అంజరియా చెప్పారు.

మేనేజ్‌మెంట్ అసోసియేషన్ బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండేళ్లుగా పెట్టుబడులు నిలిచి పోవడం, సాధారణంగా ఎగుమతి పరిశ్రమలలో మాంద్యం నెలకొనడం భారత అర్థికరంగానికి ప్రతికూలమైన దెబ్బ అన్నారు. ధరలను స్థిరంగా ఉంచుతూ, పెట్టుబడి ఉత్పత్తి పెట్టడం సంతోషాన్నిస్తుందన్నారు.

ఆర్థిక రంగాన్ని సుస్థిరత చేసి, అభివృద్ధిలు పంథాలో పెట్టడం ధరల స్థిరీకరణపై ఆధారపడి ఉన్నదన్నారు. ఆర్థిక, భద్ర సంబంధవాణిజ్య సమాచారం, పెట్టుబడి రిజర్వు సభ్యులకు [illegible]

శ్రీ జయప్రకాశ్ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ మృతిపట్ల దేశం ఒక సమర్థుడైన నాయకుని, జనసంఘ ఉన్నత నాయకుని కోల్పోయిందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ బోర్గర్భించారు.

పంజాబ్, హర్యానా పట్టణాలలో హర్తాళ్

అంబాలా, ఫిబ్రవరి 12 : శ్రీ దీనదయాల్ మృతికి సంతాప సూచకంగా పంజాబ్, హర్యానాలోని దాదాపు అన్ని పట్టణాలలోను హర్తాల్ జరిగినట్టు, శక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ నిత్యానారాయణ బెనర్జీ, షిమోగాలో ఒక ప్రకటన చేస్తూ, శ్రీ ఉపాధ్యాయ మరణవార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు.

వరంగల్‌లో

వరంగల్, ఫిబ్రవరి 12 : జనసంఘం అధ్యక్షుడు దీనదయాల్ ఆకస్మిక మృతి వరంగల్ ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించింది. పెక్కు కార్యక్రమాలు, సభలు వాయిదా పడినవి. రాష్ట్ర ఎన్.ఎన్.పి. సంయుక్త కార్యదర్శి శ్రీ సురవువుళి ఒక ప్రకటనచేస్తూ, ఉపాధ్యాయ మృతి జాతికి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. నిన్న సాయంకాలం స్థానిక జనసంఘ ఆధ్వర్యాన సంతాప సభ జరిగింది. శ్రీయుతులు బి. సదాశివరావు, ఎ. సత్యనారాయణరావు, వి. వైకుంఠం, కాజీజీ నారాయణరావు, ఎం. రామానుజాచార్య ప్రభృతులుమాట్లాడారు. ఉపాధ్యాయ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానం ఆమోదించారు. (స్వ.వి.)

వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి కృషి

శ్రీ కొండాలక్ష్మణ్ బుద్ధోధ

వరంగల్, ఫిబ్రవరి 12: రాష్ట్ర జన సంబంధశాఖా మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ నిన్న శక్కడ వెనుకబడిన తరగతుల మహా సభలో మాట్లాడుతూ దేశ శ్రేయస్సు దృష్ట్యా వర్గ రహిత సమాజ స్థాపనకుగాను వెనుకబడిన తరగతుల వారు సంఘటిత కృషి జరపాలని, వెనుకబడిన తరగతులన్నీ ఒకటిగా భావించి, వారి సమైక్యత అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

ఈ సభకు శ్రీ ఎ. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

మంత్రి శక్కడకు రాగానే శాసన సభ్యులు శ్రీ టి. ఎస్. మూర్తి, శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య, శ్రీ మాదన దూదిగిరి, శ్రీ ఎ. సత్యనారాయణ రావు ప్రభృతులు స్వాగతం చెప్పారు. సంత్రి అజాంజాహిబిల్స్ పద్ద నిల్చుగల సంబంధించిన కార్మిక వివాదాలపై విల్చు సేనేజర్ శ్రీ ఆర్. ఎస్. రావు, కార్మిక నాయకులతో చర్చలు జరిపారు.

వెనుకబడిన తరగతుల సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో వెనుకబడిన తరగతులవారు తమ ఉద్యమాన్ని తీవ్రతరంచేసేందుకు ప్రోత్సహించడానికిగాను సంస్థలు నెలకొల్పబడుతున్నవన్నారు. శ్రీయుతులు కె. ఎస్. నారాయణరావు, బి. కిష్టన్, బి. రంగనాయకులు, జి. మల్లికార్జునరావు, వై. ఎస్. రావు, పి. సర్వయ్య ప్రభృతులు కూడా మాట్లాడారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : సేక్ అబ్దుల్లా నేడు శ్రీ ఎ. కె. కృష్ణమీనన్‌ను కలిసికొని, కాశ్మీర్‌ను గురించి తమ అభిప్రాయాలు వివరించారు.

అబ్దుల్లా నేటి సాయంకాలం శ్రీ అశోక్ మెహతాను కలిసికొన్నారు.

టిబెట్‌లో రెడ్ గార్డుల ఉద్యమం

డార్జిలింగ్, ఫిబ్రవరి 12 : రెడ్‌గార్డులు ఇటీవల టిబెటన్ భాషలో కరపత్రాలను పెద్ద ఎత్తున పంపిణీ చేయడంలో టిబెట్‌లో మావో అనుకూల, వ్యతిరేక వర్గాలమధ్య అధికార పోరాటం ఉన్నతస్థాయికి చేరుకున్నట్టు శక్కడ అధికారవర్గాల వారి ద్వారా తెలియవచ్చింది.

చైనాలో రెడ్‌గార్డులు ప్రారంభించిన సాంస్కృతిక విప్లవం మావో వ్యతిరేక శక్తుం ఓటిరాలలో అంతగా చొచ్చుకుపోకపోవడం విశేషమైన అర్థాత మావో వ్యతిరేక శక్తులు తీవ్ర ప్రమాదాన్ని కలుగజేస్తూ, చైనీస్ అధికారులకు పెద్ద సవాలుగా పరిణమించిన టిబెట్ వైపుకు తమ దృష్టిని సారించారు.

రెడ్‌గార్డులు ఇటీవల విడుదల చేసిన కరపత్రంలో జనరల్ లాంగ్‌చోమహాదేని వ్యతిరేకిగా, టిబెట్‌లోని అధిపుద్ధి నిరోధక శక్తులకు సానుభూతిపరుడుగా ఉన్నట్టు ఆరోపించిందని అధికారవర్గాల వారన్నారు.

—:o:—

విద్యార్థుల అశాంతి

డాక్టర్ డి. ఎస్. రెడ్డి అందోళన

జైపూర్, ఫిబ్రవరి 11: భాష వివాదం మూలంగా పెచ్చు పెరిగిన అశాంతి నేడు తీవ్రంగా ఆందోళన కల్గిస్తున్న విషయమని, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, భారత్ సింహళం అంతర్విశ్వవిద్యాలయం బోర్డు అధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నిన్న శక్కడ అన్నారు.

విద్యావిషయక ప్రమాణాలను జాతీయ ఐక్యతను పరిరక్షించే విధంగా భాషా సమస్యను పరిష్కరించడానికి రాజనీతియుక్తమైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

విద్యార్థుల అశాంతిని గురించి ప్రస్తావిస్తూ యిప్పుడిది దేశ వ్యాప్తమూ, అపరిష్కృతమూ అయిన దన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేసి ఖచ్చితమైన విధానాన్ని రూపొందించి అవలంబించాలని ఆయన సూచించారు.

—:o:—

చండీఘర్, ఫిబ్రవరి 12 : హర్యానా పంజాబ్ ప్రభుత్వం ఉపమంత్రిగా ఈ ఉదయం రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. ఈయన ఈ బాధ్యతనే జక్యసంఘటనసంఘం చీలిపోయి అధికారంలో ఉన్న జనతాపార్టీలో చేరారు. రాజీనామా ఇచ్చిన భక్తవీర్‌సింగ్ స్థానే ఈయనను మంత్రిగా నియమించారు

విద్యా విద్యాలయాలకు పౌరులు దూరంగా ఉండాలి

భారత్-సింహళదేశాల అంతర్ విశ్వ విద్యాలయాల బోర్డు విజ్ఞప్తి

జైపూర్, ఫిబ్రవరి 12 :

జాతీయ విధానంలో సమర్థమైన సాధనాలుగా విశ్వవిద్యాలయాలు విశిష్టమైన పాత్రను నిర్వహించగలిగేందుకుగాను విశ్వవిద్యాలయాల ఆవరణలకు దూరంగా వుండవలసిందని, భారత్ సింహళ దేశాల అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డు నేడు రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేసింది.

తన 43వ సమావేశం అనంతరం బోర్డు నిన్న ఒక ప్రకటన చేస్తూ, ఏదో ఒక రాజకీయ, లేక యితర లక్ష్యాలకి ఘర్షణలుగా అధికారులకు వ్యతిరేకంగా సమ్మె, ఆందోళన వంటివి జరపడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తూ, విశ్వవిద్యాలయం మామూలుగా పని చేయడాన్ని దెబ్బతీసే కార్యకలాపాలను అ

(మిగతా 5వ పేజీలో)

కృష్ణా బ్యారేజీకి వారధి నిర్మాణం

విజయవాడ, ఫిబ్రవరి 12 — విజయవాడలో కృష్ణ లంకకు ప్రక్కగా పోయే జాతీయ రహదారి మీదుగా ట్రాఫిక్ మరలించేందుకు వీలుగా కృష్ణా బ్యారేజీమీద ఒక వారధి నిర్మించటానికి కేంద్ర రవాణా శాఖ 24 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.

దీనికి సంబంధించిన స్థానులు గత 6 సంవత్సరాలుగా తుదినిర్ణయం రాకుండా ఉన్నాయి. ఎప్పటికప్పుడు నిర్మాణ ఖర్చు, సామగ్రి ఖర్చు పెరిగిపోవటమే యింటుకు కారణంగా చెప్పబడుతోంది.

ఈ జాతీయ రహదారి నడిమట వద్ద ఒక సర్క్యులర్ బ్రిడ్జి మీదుగా ముఖ్య రహదారిలో కలుస్తుంది. కృష్ణానదిమీద రైల్వే బ్రిడ్జిరెండుగా ఒక సబ్ వే కూడా నిర్మాణం అయింది. అయినా యీ వారధి లేకపోవటం వల్ల యీజాతీయరహదారి మీదుగా ట్రాఫిక్ మరలించటం సాధ్యం కాకపోతోంది.

కొంత కాలం క్రింద కేంద్ర మంత్రి డా. కె. ఎల్. రావు యీ విషయాన్ని కేంద్ర రవాణామంత్రి దృష్టికి తెచ్చారు.

భాషా సమస్యపై 19వ తేదీన రాష్ట్ర శాసన సభలో చర్చ

ముఖ్యమంత్రి ప్రకటన : వెంటనే చర్చ జరగాలన్న ప్రతిపాదనపై తర్జన భర్జన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12:—హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంగా, ఆంధ్రరాయలసీమ ప్రాంతాలలో జరుగుతున్న సంఘటనలపై నేడు రాష్ట్ర శాసన సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు దమ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజలను కల్లోల పరిస్తున్న భాషా సమస్యపైన శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, సి. వి. కె. రావు, కమయ్య ప్రభృతులు శాసన సభ కార్యాలయానికి పంపిన వాయిదా తీర్మానాలపై తమ తమ అభిప్రాయాలు వెల్లడించుకునేందుకు నేడే చర్చకు అవకాశం యివ్వాలని సభాపతికోరిన సందర్భంలో వారు పై ఆందోళన వ్యక్తపరిచారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బోర్డం చేసుకుంటూ, భాషా సమస్యపై చర్చకు రేపు సాయంత్రం 4 గంటలకు సభాపతి అధ్యక్షతన శాసన సభా కమిటీ హాలులో అన్ని రాజకీయ పక్ష నాయకుల సమావేశం జరుగుతుందని సభ్యుల దృష్టికి తెచ్చారు.

ఈ సమావేశాన్ని సభా నాయకుడైన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏర్పాటు చేశారు.

ఈ సమస్యపై నేటి రాజకీయ పక్షాల నాయకుల సమావేశంలో ఒక ఏకగ్రీవ తీర్మానం రూపొందించడం జరుగుతుందనీ, దానిపైన సభలో చర్చకు తావు 19వ తేదీన అవకాశం కల్పించామనీ, సమస్త సభ్యులు అంత వరకు పోకుండ చర్చించుకుంటుందనని సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

ప్రతి క్షణము బాధాకరమైన సంఘటనలకు దారితీస్తున్న భాషా ఆందోళనను గూర్చి చర్చకు 19వ తేదీవరకు ఆగడం సమంజసంగా లేదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. అంతకు ముందునే, సాధ్యమైనంత వరకు నేడే యీ చర్చకు అవకాశ కల్పించ వలసిందని సభ్యులు పలువురు పట్టుపట్టే కోరారు.

సభ్యుల ఆందోళన తమకు తెలుసునని, ఈ ఉద్యమం, రాష్ట్రంలో స్థిరపడ్డవారి కలవరపరుస్తూన్నదని సభాపతి అన్నారు. నిర్మాణ తీర్మానం చేపట్టి నాయకుల సమావేశంలో రూపొందిన నిముషాల సభ్యులు తమ తమ నాయకులతో సంప్రదించుకుని, నేటి తే 19వ తేదీకి సమయే తీర్మానంపై చర్చకు అవధిని గూర్చి నిర్ణయించుకోవలసిందనీ సభాపతి అన్నారు. సభ్యులు సూచించిన, తాంతంగా నిష్పాక్షికంగా ఆలోచించి, భాషా విషయంలో దేశంలో నెలకొనిన ప్రశాంతతకు సౌహార్దత సమకూరేందు గాను తున్నామని అయిన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

"మూడు వారాలుగా రాష్ట్రంలో ఆందోళన సాగుతోంది. అనేక మంది అనేకరోట్ల రైళ్ల తోడదంటి చర్యలకు పూనుకొంటున్నారు, ప్రతిసంఘటనకు ప్రాముఖ్యం పుట్టింది. అయితే, అన్ని సంఘటనలు భాషా సమస్యకు ముడిపడి వున్నవే

బెంగాల్ మిశ్రమ మంత్రి వర్గానికి ప్రమాదం

19 మంది శాసనసభ్యుల మద్దతు ఉపసంహారం: కొత్తప్రభుత్వం ఏర్పరచనివ్వాలని గవర్నర్‌కు లేఖ

కలకత్తా, ఫిబ్రవరి 11:

కాంగ్రెసు, ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ తిరుగుబాటుదారులు మొత్తం 19 మంది ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గానికి తమ మద్దతు ఉపసంహరించడం, ఐక్యసంఘటన మద్దతుతో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తగిన మెజారిటీ తమకు కలదని వారి నాయకుడు, మాజీ శాసనసభాపతి, అర్థికమంత్రి అయిన శ్రీ శంకర్‌దాస్ బెనర్జీ ప్రకటించడంతో పశ్చిమబెంగాల్ రాజకీయపరిస్థితి నేటిరాత్రి విచిత్రంగా మారిపోయింది.

తిరుగుబాటు దారులు సమిష్టిగా వ్రాసిన ఒక లేఖలో తమ నిర్ణయాన్ని గవర్నర్ శ్రీ ధర్మవీరకు తెలియ జేశారు. తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్‌ఘోష్ (ఎం. ఎల్. సి) ఈ లేఖను గవర్నర్‌కు నేటి సాయంత్రం అంద జేశారు.

తాము స్వయంగా 16 మంది శాసన సభ్యులను గవర్నర్ ఎదుట హాజరు పరచామని శ్రీ ఘోష్ పత్రికా విలేఖరులకు తెల్పాడు.

శ్రీ అతుల్ ఘోష్ తమతో మాట్లాడి వెళ్లిన వెంటనే, శ్రీ ధర్మవీర, ముఖ్యమంత్రి డా. పి. సి. ఘోష్‌ను పిలిపించి, కొత్తగా కలిగిన పరిణామాలను గూర్చి చర్చించారు. అయితే వారి చర్చల వివరాలు వెల్లడికాలేదు.

ముఖ్యమంత్రి ఆ మీదట తమ నివాస భవనంలో శ్రీయులు అతుల్యఘోష్, పి. సి. సేన్, కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ నాయకుడు శ్రీ కె. ఎల్. దాస్ గుప్తా, పి.సి.సి. అధ్యక్షుడు డా. పి. సి. చందర్, శ్రీ విజయ్‌సింగ్ నహార్ సహా కాంగ్రెసు అగ్రనాయకులతో చర్చించారు.

నేడు పగలు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం. బానుతో కూడా డా. ఘోష్ చర్చలు జరిపారు.

తిరుగుబాటు దారులు "ఇండియన్ నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్" అన్న పేరుతో నూతన పార్టీగా ఏర్పడ్డారని, దానికి శ్రీ శంకర్ దాస్ బెనర్జీ నాయకుడనీ, తాము ఉప నాయకులమనీ శ్రీ అతుల్‌ఘోష్ తెల్పారు.

శ్రీ బెనర్జీ గవర్నర్‌కు వ్రాసిన ఒక లేఖలో ఇలా పేర్కొన్నారు: "శాసన సభలో 132 మంది సభ్యులు గల ఐక్య సంఘటన మద్దతులో మేము జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నామని ఇండియన్ నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుని హోదాలో నేను మీకు తెలియ జేస్తున్నాను. ఐక్య సంఘటన మద్దతు మా ప్రస్తుతానికి శాసన సభలో మాకు మొత్తం 151 మంది సభ్యుల బలం ఉన్నది. అందువల్ల శాసన సభలో నాకు మెజారిటీ ఉన్నది కాబట్టి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ వలసిందుకు నాకుఅనుమతి ఇవ్వ వలసిందిగా కోరుచున్నాను."

"అవసరమైనప్పుడు" గవర్నరును కలుసుకొనడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని శ్రీ బెనర్జీ, శ్రీ అతులోష్ ఘోష్ లూ ఉభయులు కూడా తెల్పారు.

నామినేట్ చేయబడిన కుమారి ఎ.పీమాంటిల్, శ్రీ కిన్‌ఫర్డ్ ట్రోనా కూడా ఈ 19 మంది తిరుగుబాటు శాసన సభ్యులలో ఉన్నారని శ్రీ అతులోష్ ఘోష్ చెప్పారు.

19 మంది శాసన సభ్యుల సమిష్టి లేఖలో ఉన్న విషయాలను ముఖ్యమంత్రికి తెలియ జేయగలమని గవర్నర్ తమకు చెప్పారని శ్రీ అతులోష్ వెల్లడించారు. "ముఖ్యమంత్రికి ఇష్టమైతే రాజీనామా చేయవచ్చు. లేక పోతే తన బలాన్ని ఆయన శాసన సభలో పరీక్షించుకొనవచ్చు" అని గవర్నర్ తమలో చెప్పినట్లు కూడా శ్రీ అతులోష్ తెల్పారు.

11 మంది శాసన సభ్యులు "అన్ని స్థాయిలలోనూ" శాసన సభ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడం నేడు కలిగిన మరొక పరిణామమని శ్రీ ఘోష్ చెప్పారు.

ఈ రాష్ట్రంలో జాతీయ కాంగ్రెసు ప్రతిష్ఠను నిలబెట్టిన శ్రీ అతులోష్ ఘోష్‌పై అన్యాయంగా తీసుకున్న క్రమశిక్షణ చర్య దృష్ట్యా తామా నిర్ణయానికి వచ్చినట్లు ఈ 11 మంది శాసన సభ్యులు సమిష్టిగా వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖను శ్రీ ఘోష్ విడుదల చేశారు.

ఈ సభ్యుల నుంచి తమకెట్టి రాజీనామా లేఖ అందలేదని డా. చందర్, శ్రీ అతుల్య ఘోష్ ఈ ఉభయులు కూడా తెల్పారు.

ముఖ్యమంత్రితో చర్చ జరిపిన అనంతరం అతుల్యఘోష్ విలేఖరులతో ప్రసంగిస్తూ మెజారిటీ లేకపోతే మిశ్రమ మంత్రి వర్గం నాయకుడుగా డాక్టర్ పి. సి. ఘోష్ ఆ విషయాన్ని మాకు తెలుపగలరు అని పేర్కొన్నారు అన్నారు.

"శాసన సభ్యులు రాజీనామా చేసినమాట వాస్తవమే అయితే మాకు మెజారిటీ లేకపోతే మేము రాజీనామా చేస్తాము. శాసనసభలోనే ఈ బలాబలాలు తేలాలి" అని చందర్ పేర్కొన్నారు.

విలేఖరులతో ప్రసంగించడానికి ముఖ్యమంత్రి నిరాకరించారు.

———:o:———

కాంగ్రెసు అధ్యక్షునితో బ్రహ్మానందరెడ్డి చర్చ

ఫిబ్రవరి 17 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బెంగుళూరు వచ్చినట్లయితే కాంగ్రెసు అధ్యక్షునితో భాషాసమస్యపై చర్చ జరుపగలరని భావిస్తున్నారు.

చేవ్ శ్రీ నిజలింగప్ప బెంగుళూరు వెళ్లి తిరిగి 23 వ తేదీన విమానంలో ఢిల్లీ వస్తారు.

ప్రాంతీయభాషల్లోనే ఇంజనీరింగ్ విద్య

మొరార్జీ దేశాయ్ స్పష్టీకరణ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 11:— ఇంజనీరింగ్ విద్యా బోధన ఇంగ్లీషులోనే జరుగాలన్న సూచనను ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు గట్టిగా తిరస్కరించారు.

భారతీయ ఇంజనీర్ల 48 వార్షిక మహాసభ శ్రీ దేశాయ్ నేడు ప్రారంభించారు.

ఇంజనీర్ సంఘం అధ్యక్షుడు శ్రీ అంటియా ప్రసంగిస్తూ, ఇంజనీరింగ్ విద్యా బోధన ఇంగ్లీషులో కొనసాగాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని సాంకేతిక శాఖల మంత్రులూ ఇంజనీర్ సాంకేతిక నిపుణులు ఉండాలని కోరారు. ఇంజనీరింగ్ సంఘ ప్రతినిధులను లోక్‌సభ, రాజ్యసభ, శాసన సభలకు నామినేట్ చేయాలనీ కూడా శ్రీ అంటియా కోరారు. ఈ సూచనను శ్రీ దేశాయ్ తిరస్కరించారు.

భారతదేశ పురోగతితో ఇంజనీర్ల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. భారత ఇంజనీర్ల సంఘం మాజీ అధ్యక్షులు డా. త్రిగుణసేన్, డా. కె. ఎల్. రావులు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. కాబట్టి ఇంజనీర్ల సంఘాన్ని చిన్న చూపు చూస్తున్నట్లు ఎవరూ భావించరాదని శ్రీ దేశాయ్ అన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇంజనీర్లను ప్రభుత్వ కార్యదర్శులుగా నియమించి కొత్త ప్రయోగం చేశారు. ఆ ప్రయోగం విఫలమైంది. అయితే యిట్టి ప్రయోగాలు జరుగుతూనేఉండాలిఅని శ్రీ మొరార్జీ అన్నారు

నిజలింగప్ప ప్రధాని చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేటిసాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని భాషాసమస్యపై చర్చ జరిపారు.

గంటసేపు జరిగిన సమావేశంలో అస్సాంలో ఇటీవల జరిగిన సంఘటనలు, పశ్చిమ బెంగాల్‌లోని రాజకీయ పరిస్థితి చర్చించబడినవి.

హిందీ,హిందీయేతరరాష్ట్రాల వారిభిప్రాయాందోళనలుతాలగించటానికై కాంగ్రెస్‌కార్యవర్గం చేసిన తీర్మానం ప్రకారం సాధ్యమైనంత త్వరలో చర్య తీసుకొనవలసిన అవసరాన్ని తాము ప్రధానితో గాక్కి చెప్పినట్లు విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

భాషా సమస్యపై తమతో చర్చ జరుపటానికై బెంగుళూరులో రేపుగాని ఎల్లుండిగాని తమను కలుసుకొనవలసిందిగా తాము శ్రీ కామరాజును ఆహ్వానించినట్లు శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

విజయవాడలో సంతాపం

విజయవాడ, ఫిబ్రవరి 11—భారతీయ జనసంఘ అధ్యక్షులు శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ దుర్మరణ వార్త ఈ రోజు ఇక్కడ ప్రజలకువిస్మయంకలిగించింది. కార్యకర్తలను ఆశ్చర్య చకితులను చేసింది. పిడుగుపడ్డట్టుగా పట్టణం అంతా వ్యాపించింది. జనసంఘ కార్యకర్తలు నల్లబాడ్జీలు ధరించి తమ సంతాపం ప్రకటించారు. రేపు పట్టణం అంతా హర్తాల్ జరిపించి సాయంకాలం కాళేశ్వరరావు మార్కెటుమీద పెద్ద సంతాప సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది.

అఖిలభారత జనసంఘం ఉపాధ్యక్షులు శ్రీ జాపూజీ యజ్ఞ నారాయణ ఈ దుర్మరణాన్ని గురించి అగ్రనాయకులతో చర్చించేందుకు ఈ రాత్రిఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

ఈ రోజు సాయంత్రం ఇక్కడ రెండు సానుభూతి సభలు జరిగాయి. ఆ సభలలో శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ సర్వోత్తమ నాయకుడు, మహా సేనాని, అజాత శత్రువు, సమాధేధావి, త్యాగి, సాధువు నిష్కపటిలని వర్ణించి,వారిగుణగణాల్ని కీర్తించి,వారిసేవలను స్మరించి వారికి తమ జోహార్లు, వారి మరణానికి తమ సంతాపాన్ని అశ్రుతర్పణాన్ని సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనుమానరహితమైన విచారణ జరిపించి దోషులను నిర్దాక్షిణ్యంగా శిక్షించాలని ఉపన్యాసకులు కోరారు.

సామాన్యరంగం చౌకులో జరిగిన సభకు శ్రీ మానేపల్లి రాజారావు అధ్యక్షత వహించారు. గాంధీనగరం సెంటర్‌లో జరిగిన సభకు శ్రీ భరతశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎల్. ఎస్. రాజు (రాష్ట్ర జనసంఘ కార్యదర్శి), టి. లక్ష్మీనారాయణ, కె. వెంకటేశ్వర్లు, బాయన అప్పారావు, ఉపద్రష్ట వెంకటరమయ్య, రామచంద్రరావు (ఆర్.ఎస్.ఎస్), ఎం. నారాయణ (ఎస్. ఎస్. పి) తాతినేని మురళీధరరావు (ఎస్. ఎస్. పి కార్యదర్శి), ఈమని కోటేశ్వరరావు (పి. ఎస్. పి), ఎ. సాంబశివరావు (వాణిజ్య సంపాదకులు) ప్రసంగించారు.

స్వర్గీయ శ్యామప్రసాద్ ముఖర్జీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారలు కూడా యిరాగే అనుమానాస్పదమైన పరిస్థితులలోనే మరణించటం జరిగిందని ప్రకటించారు.

శ్రీ శ్యామప్రసాద్, దీన్‌దయాల్ భారతీయ జనసంఘం నిర్మాతగా గుర్తించి పేర్కొన్నారు అన్నారు.

పట్టణ ఎస్. ఎస్. పి.

విజయవాడ పట్టణ సంయుక్త సోషలిస్టు పార్టీ అత్యవసర సమావేశం యీ రోజు సాయంత్రం యిక్కడ ఎస్.ఎస్.పి. కార్యాలయంలో జరిగి భారతీయ జనసంఘ అధ్యక్షులు శ్రీ దీనదయాల్ దుర్మరణానికి జోహార్లు సమర్పిస్తూ వారి మరణానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించారు.

విశాఖలో రెండు కైళ్ల నిలిపివేత

హిందీ వ్యతిరేక ప్రదర్శకుల చర్య

హైదరాబాదు, ఫిబ్రవరి 11—హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నేడు విశాఖ పట్నంలో రెండు రైళ్లను నిలిపివేశారని ఇచ్చటకుచేరిన సమాచారంవలన తెలుస్తున్నది.

ఆర్థిక దుస్థితి నివారణకు వనరుల సమీకరణ ముఖ్యం

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సభలో ప్రధాని శ్రీమతి గాంధీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:

ప్రస్తుత "ఆర్థిక దుస్థితి"ని అధిగమించే నిమిత్తం లభ్యమైన వనరులన్నిటినీ సమీకరించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కాంగ్రెస్ పార్లమెంటరిపార్టీ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఏకాలను రూపొందించడంలో ప్రజలను సంబంధం కట్టించి, వాటిని అమలు చేసేందుకు దిక్కైన పని చెయ్యాలని కూడా శ్రీమతి గాంధి సూచించారు.

ఈ ఏడు వ్యవసాయోత్పత్తి, దిగుమతులు పెరిగే అవకాశాలు కనిపిస్తూండటం ఇచ్చి ప్రధాన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమలలో సూచ్యం తగ్గుతున్నది. అంతర్జాతీయ పోటీకి తట్టుకుని భారీ కాంట్రాక్టులు కుదుర్చుకొని ఉండటం దృష్ట్యా వివిధ సరుకుల ఎగుమతులు పెరుగుతాయి."అయినప్పటికీ మనం జేబర్గా ఉండే వీలులేదు. మన ఆర్థికాభివృద్ధి ఈ నాటికి కూడా చాలా దేశాలకంటే తక్కువనా ఉన్నది" అని ఆమె వివరించారు.

రైతులు, కార్మికులు సాంకేతిక నిపుణులు, వర్తకులు తాము కూడా అభివృద్ధి కృషిలో పాల్గొంటున్నామన్న భావంతో పడేట్టు చేయడం ఆర్థిక పరిస్థితిని చక్కబరచేందుకు అత్యావశ్యకమైన మార్గమని శ్రీమతి గాంధిఅన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలలో పని చేసే వారు ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నదని ఆమె తెల్పారు.

దురదృష్టవశాత్తు వనరుల సమీకరణ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా లేదనీ, అవాంతర నిల్వలను ఏర్పాటు చేసుకుని, వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి పరచేందుకు వ్యూహాన్ని రూపొందించుకోవాలన్నారు.

గ్రామ సీమలలో వచ్చిన చైతన్యాన్ని,పేలుదరుగుత్తి ఎత్తుతులపట్ల ప్రజల ఉత్సాహాన్ని ప్రస్తావించి, ఆరోగ్యోత్పత్తి కార్యక్రమాన్ని దురుసుగా నిర్వహించేందుకు అవసరమైన సెట్కు బదులుగా సమకూర్చుకొనడానికి ప్రధాన సమస్య గా ఉన్నదని ప్రధాన మంత్రి చెప్పారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగం ప్రారంభిస్తూ,దేశంలో నానాటికి క్షీణిస్తున్న శాంతి, భద్రతల పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

మీరట్‌లో మత కల్లోలాలు, అస్సాంలో దుర్మార్గకాండ, భాషా సమస్యపై ఆశాంతి ఉద్రిక్తత, ఈ పరిస్థితిని మరింత జటిలం చేసినవని ఆమె అన్నారు.

కాంగ్రెసు పార్టీ మద్దతుతో కొన్నిరాష్ట్రాలలో ఏర్పడిన ప్రభుత్వాలను ప్రస్తావించి, "దీనివల్ల పార్టీ బలపడి, రాజకీయంగా ఇతోధికమైన సుస్థిరత ఏర్పడుతుందోలేదో చూడవలసి ఉన్నది" అని శ్రీమతి గాంధి అన్నారు.

రాజకీయ సుస్థిరత ఏర్పడేట్లు, ప్రజాస్వామ్యం సక్రమంగా పని చేసేటట్లు చూడటమే కాంగ్రెసు పార్టీ ప్రధాన లక్ష్యమనీ, అధికారం కోసం, స్వల్పకాలిక ప్రయోజనాల కోసం ఆదుర్దా పడరాదనీ అన్నారు.

సమైక్యతను, సేవాభావాన్ని పెంపొందింపజేసుకుని, ఏదేశాలు ఏమైనా ఉన్నట్లయితే శాసన సభలలో కాక,పార్టీ సమావేశాలలోవాటిని పరిష్కరించుకోవాలని కాంగ్రెసు సభ్యులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, సహకార భావంతో వ్యవహరించాలనీ, ప్రతిపక్షం సవాలును ఎదుర్కొని, సభలో మరింత పొందుగా మెలగవలసిందని దానికి నవ్య చెపాలనీ కూడా శ్రీమతి గాంధి అన్నారు.

———:o:———

గౌహతిలో బాంబు ప్రేలుడు

గౌహతి, ఫిబ్రవరి 11—గౌహతి తూర్పు ప్రాంతంలో ఒక నివాస భవనంపై ఒక నాటు బాంబును నేటి రాత్రి 8—30 గంటలకు విసిరివేశారు.

ఆ బాంబు పెద్ద శబ్దంతో పేలింది. పైకప్పులో రంధ్రం ఏర్పడింది. ఎవరికీ గాయాలు తగలలేదు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఇంజనీర్లు, టెక్నీషియన్ల నిరుద్యోగ నివారణ పథకం

—డాక్టర్ సేన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:

దేశవ్యాప్తంగా గల అనేక సంస్థలనుంచి అసంఖ్యాకంగా బయటకు వస్తున్న ఇంజనీర్లు, టెక్నీషియన్ల నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు నైపుణ్యగల చర్యలు గల పథకాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రూపొందించింది.

ఈపథకాన్ని కేంద్రంలోని వివిధమంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు ఆమోదానికై పంపారు.

విద్యా మంత్రిత్వ శాఖ రూపొందించిన పథకాన్ని గురించి చర్చించేందుకు ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖ, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, పారిశ్రామికఅభివృద్ధి,ఆర్థిక,దేశీయాంగమంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా విద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్, ప్రణాళిక సంఘానికి విజ్ఞప్తి చేశారు.

ఇంజనీరింగు సిబ్బంది, డిప్లొమా హోల్డర్ల నిరుద్యోగ సమస్యపై డాక్టర్ సేన్ ఇటీవలకే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో కూడా సంప్రదించారు. ఉపాధ్యక్షుడు డాక్టర్ గజేంద్రగడ్కర్ చర్చలు జరిపినట్లు తెలిసింది.

ఈ పాలికి సమస్యకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం కనుగొనాలని జాతీయంగా ఈ సమస్యను కొనసాగించడానికి అనుమతించరాదని డాక్టర్ సేన్ భావిస్తున్నారు.

విద్యాశాఖ పథకాన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగంలోని సంస్థలు అంగీకరించిన పక్షంలో, విద్యామంత్రిత్వ శాఖవారు వివిధ రాష్ట్రాలతో కూడా సంప్రతించి అవసరమైన చర్యలు చేపట్టవలసి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం 7 నుంచి 8 వేల మంది సివిల్ ఇంజనీరింగ్ పట్టభద్రులు, 10 నుంచి 12 వేల వరకు డిప్లొమా హోల్డర్లు నిరుద్యోగులుగా వున్నారని 1967 లో శిక్షణార్థి నాసిక్ మొత్తం విద్యార్థులలో నిరుద్యోగులైన వారు సగం మంది కలరని 1969—70 నాటికి 20 వేల ఇంజనీరింగ్ పట్టభద్రులు, 30 వేల డిప్లొమా హోల్డర్లు విద్యాభ్యాసం ముగించినప్పుడు నిరుద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుందని విద్యామంత్రిత్వ శాఖ పేర్కొన్నది. దీనికితోడు వివిధ రాష్ట్రాలలో ఇంజనీర్లను రిక్రూటు చేయడం కూడా జరుగుతున్నది.

పూలమొక్కల స్థానే కూరల మొక్కలు

హైదరాబాద్‌లో గోరా ఉద్యమం: పోలీసులతో ఘర్షణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11—శాసన సభ భవనాలకు ఎదురుగా పార్కులలో పూల మొక్కలను పెరికివేసి వాటికి బదులుగా కాయగూరల మొక్కలను నాటే ఉద్యమాన్ని శ్రీ గోరా, ఆయన అనుచరులు నిర్వహించకుండా నిరోధించబూనికి నేడు పోలీసులు ఎంతో క్రమ పడవలసి వచ్చింది.

పోలీసులు, ప్రత్యేక పోలీసు సిబ్బంది పున్నప్పటికీ సర్వోదయ కార్యకర్తలు కొన్ని పూల మొక్కలను పెరికివేసి, వాటిస్థానే టమాట మొక్కలను ఇతర కాయగూరల మొక్కలను నాటారు.

శ్రీ గోరా, ఆయన సతీమణి శ్రీమతి సర్వత్రి, కుమారుడు శ్రీ అవణంతో సహా 15 మంది సర్వోదయ కార్యకర్తలను పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు. వీరిలో కొందరిని బలవంతంగా పోలీసులు తీసుకు వెళ్లారు.

———:o:———

పాలిశామికంగా భారత్ పురోగతి

ఢిల్లీలో ప్రదర్శన ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—భారీ, మధ్య తరగతి లఘు పరిశ్రమలలోను, వినిమయవస్తు పరిశ్రమలలోను భారత్ సాధించిన పురోగతి, భారత్ ఎగుమతి స్తోమతను ప్రతిబింబించే విధంగా వాణిజ్య మంత్రిత్వ శాఖవారు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో "పురోగతి చిత్రణ" అనే ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

పెక్కు ప్రభుత్వ రంగం సంస్థలు, టాటా సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

భారతదేశం సాధించిన పురోగతిని గురించి, యితర వర్ధమాన దేశాలకు ఏయే రంగాలలో అది సహాయం చేయగలదో ఆ సహాయాన్ని గురించి సమితి వాణిజ్య మహాసభలో పాల్గొంటున్న 132 దేశాల ప్రతినిధులకు తెలియజేయడం కోసం ఈ ప్రదర్శనాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

హిందుస్థాన్ ఉక్కు సంస్థ, భారత్ భారీ విద్యుత్ పరికరాల సంస్థ, భారతీయ రైల్వే వ్యవస్థ భారత్ ఎరువుల సంస్థ, నూనె, సహజ వాయువుల సంస్థ, ప్రభుత్వ వాణిజ్య సంస్థ, హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థ ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి.

———:o:———

మెట్టుపాళియంలో పూర్తి హర్తాళ్

కోయంబత్తూరు, ఫిబ్రవరి 11: ఫిబ్రవరి 8 వ తేదీన కాంగ్రెస్ సభలో తమిళనాడు కాంగ్రెస్‌అధ్యక్షుడు ప్రసంగిస్తున్నసమయంలో రాళ్లు రువ్విన సంఘటనకు నిరసనగా నేడు మెట్టుపాళియం పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగింది.

కాంగ్రెసులో ప్రధాని ఏకాకిగా లేరు

నిజలింగప్ప స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—హైదరాబాద్ కాంగ్రెస్‌మహాసభ అనంతరం కాంగ్రెస్‌పార్టీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏకాకిగా మిగిలిపోయారన్న మాటలూపూర్తిగానిరాధారమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

యు. ఎన్. ఐ. విలేఖరితో జరిగిన ఒక గోష్ఠిలో హైదరాబాద్ కాంగ్రెస్ సమావేశాలలో ఎన్నికల అనంతరం పార్టీలో ప్రధాని శ్రీమతి గాంధి ఏకాకిగా మిగిలిపోయారన్న భావం కలుగుతోంది. దానిపై 1— అభిప్రాయం ఏమిటి ? అని అడిగారు.

శ్రీ నిజలింగప్ప:కొంతమంది రాజకీయాల మాట్లాడుతున్నట్లు నా భావం.వారెవరో నాకు తెలియదు. ప్రధాని ఏకాకి అయినారని చెప్పటం పూర్తిగా నిరాధారం. ఎవరినీ ఏకాకిగాచేయటం నా అభిమతంకాదు. ఆమెను ఏకాకిగా చేయాలనుకొనేవారు చాలా చెడ్డవారని నా అభిప్రాయం.

ప్రశ్న: కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కొన్ని రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలను పార్టీ అధిష్ఠానవర్గం మార్చవలసి వచ్చేటట్లు చేయాలని హైదరాబాద్‌లో చేయబడిన సూచనపై మీ అభిప్రాయం ఏమిటి ?

జవాబు : ఆ సూచనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆయా ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది కాంగ్రెసు పార్టీయే కదా. పరిపాలనలో జోక్యం చేసుకోవాలని నేను భావించటంలేదు. అయితే విధానాలు నిర్ణయించటం, అమలు జరపటంలో పార్టీకి బాధ్యత కలదని నా అభిప్రాయం.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ. మత తత్వంగల జనసంఘాలు, కమ్యూనిస్టు పార్టీకి తాము వ్యతిరేకులమనీ, సుస్థిరమైన ప్రభుత్వ స్థాపనకు అవసరమైతే ప్రజాసామ్యంలో నమ్మకంగల ఇతర పార్టీలతో కలిసి ప్రభుత్వంఏర్పాటు చేయటానికి తాను వ్యతిరేకిని కానని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

———:o:———

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : భారత్‌లో తన మూడు రోజుల పర్యటన ముగించుకొని దక్షిణ రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేటి ఉదయం ఇక్కడనుంచి మాస్కో బయలుదేరి వెళ్లారు.

వ్యవసాయ పరిశోధకులలక్ష్యాలు

ప్రధాని ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : రాబోవు సంవత్సరాలలో వ్యవసాయ పరిశోధకులు ముందు నాలుగు లక్ష్యాలు ఉన్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆ లక్ష్యాలు ఇవి: 1. సాంప్రదాయ వ్యవసాయ ప్రయోజనాలను సమీకరించి, సంబంధిత పరిశ్రమలకు సరైన శ్రద్ధను చూపడం ద్వారా పండ్ల తగులడలను అరికట్టాలి. 2. గణనీయ స్థాయిలో వ్యవసాయాన్ని మరింత లాభదాయకం చేయాలి. 4. రైతు సామర్థ్యాన్ని పెంపొందించే పనిముట్లను తయారుచేయాలి.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ స్వర్ణోత్సవంలో ప్రసంగించారు.

———:o:———

భాషాసమస్యపై ముఖ్యమంత్రితో శ్రీ లెన్నేటి చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10 : లోకసభ సభ్యుడు శ్రీ లెన్నేటి విశ్వనాథం నేడు భాషా సమస్య పరిష్కారాన్ని గూర్చి హిందీయేతర రాష్ట్రాలలో ఇంగ్లీషునే కొంతకాలం అనుసంధాన భాషగా ఉంచవలసిన అవసరాన్ని గూర్చి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారిని, వారి అధికార భవనం ఆనందనిలయంలో కలుసుకుని చెప్పారు.

విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రిమున్నగు ప్రాంతాలనుంచి విద్యార్థుల ప్రతినిధులు ఫిబ్రవరి 12వ తేదీన తమను కలుసుకుని, తమకు ఉండే సాధక బాధకాలను తెలుపుకుంటామని అన్నదానికి ముఖ్యమంత్రి ఆమోదించారు. విద్యార్థుల ఇక్కట్లు గూర్చి, వారి కష్ట సుఖాలను గూర్చికూడా ఆ రోజే తెలుసుకుంటామని ఆయన "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో నేడు అన్నారు.



అహ్లాదము, వినోదములకై మిత వ్యయముతో అధిక మన్నికగల TRW హోస్సెస్ లనే వాడండి (సక్షన్ & డెలివరీ)

అన్ని కర్మాగారములకు, గృహావసరములకు ఉపయోగపడునవి.

ట్రివేంద్రం రబ్బరు వర్క్స్ లిమిటెడ్, ట్రివేంద్రం-7.

SISTA'S-TRW. 113. TE

ఆంధ్ర దేశానికి డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్ మెరికన్ టైల్ డిస్ట్రిబ్యూటర్లు,

తెనాలి [illegible] 65/49 బి. రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశుగణాభివృద్ధిశాఖ, హైదరాబాద్

టెండరు నోటీసు

ఈ రాష్ట్రమునందలి, మిగిల ప్రభుత్వ పశువుల మరియు కోళ్ల పారములకు [illegible] 69 [illegible] (1) పశువులకు [illegible] (2) కోళ్లకు [illegible] (3) కోళ్లకు [illegible] (4) కోళ్లకు చేరిన అపోమున్ను, నవ్వలు [illegible] కోరుచున్నది.

	పశువులకు బలిమి మిశ్రమములు	కోళ్లకు బలిమి మిశ్రమములు	సింథటిక్ విటమిన్ మిశ్రమము (విటమిన్ A, B12, D3) కోళ్లకు	చేప లార్వారము
1. సరఫరా పరిమాణం	కే. జి. 40,000	కే. జి. 20,000	కే. జి. 1,000	కే. జి. 90 000

2. సప్లిమెంటరీలు రు. 56,000 రు. 20,000 రు. 52,000 రు. 62 000
3. కంట్రాక్టు కాల పరిమితి తేదీ 1-4-1968 నుండి 31-3-1969 వరకు
4. టెండరు డాకుమెంటు ఖరీదు (తిరుగు బహుమతి) రు. 5-10
5. కంట్రాక్టుకు ఒక అమలుపరుచుకు రు. 500/- ఒక్కొక్కటి [illegible] రు. 1,000/-
6. టెండర్లు అంద

గంటల పంచాంగం

శ్రీ ప్లవంగనామ సం. మాఘ శు, చతుర్దశి;
1968 సం. ఫిబ్రవరి 13 మంగళవారం
మంగ: చతుర్దశి : వ. 1.21 పున్నమి : వ. 10.30, వర్జ్యం : రా.11.4 మొదలు 12.38 వరకు.

1968 సం. ఫిబ్రవరి 14 బుధవారం
బుధ, పూర్ణిమ : వ. 12.13, ఆ శ్రీ ష : వ. 10.4, వర్జ్యం : రా. 9.38 మొదలు 11.10 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ ప్లవంగనామ సం. మాఘ శుద్ధ, చతుర్దశి.
మంగళవారం

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ

—:o:—

జనసంఘం అధ్యక్షులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ మనకిక లేరు. దేశానికి లేరు. దేశము, దేశ ప్రజలు కూడా నిజాయితీ, నీతి, శక్తి, సామర్థ్యము, అందుకు తగిన మేధా సంపన్నత గల ఒక మహా నాయకుని కోల్పోవడం జరిగింది. జనసంఘం పార్టీ ఒక మహా కార్యకర్తను, ఉత్తమ జాతీయుని కోల్పోయింది. దేశ రాజకీయ రంగం ఒక ఉదాత్త మేధిని, సమన్వయ పథఃవధి కోల్పోగొట్టుకున్నది.

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ మరణ ఉదంతాని[illegible] వస్తున్న వార్తలు దారు[illegible] ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ [illegible]త్వం ఈ మరణోదంతాన్ని [illegible]రించి విచారణకు ఉత్తర్వు [illegible]సింది. అందువల్ల ఆ విచార[illegible]శాలు తేలేదాకా ఎవ్వరూ [illegible]గాని ఏమి చెప్పడానికీ లేదు. అయినా ఈ వ్యవహారం ఏమ[illegible]గంగా విచారింపబడి, అంతు [illegible]ల్చబడవలసిన అవసరముంది.

ఈ విషయాన్ని భారత ప్రభుత్వం విశదంగా గుర్తించి నట్లు ప్రధానమంత్రి సంతాప ప్రకటనలో స్పష్టంగా ఉంది. ఈ వ్యవహారంలో ఏది ఎట్లా జరిగినా, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఇకలేరు. ఇక రాజకీయంగా వేరైన అభిప్రాయాలు కలవాళ్లు కూడా పండిట్ దీనదయాళ్ గొప్పతనాన్ని ప్రశంసిస్తున్నారు అంటే, అది ఆయన ఉత్తమ వ్యక్తితానికి, ఔన్నత్యానికి నిదర్శనం కాక మరేమి అవుతుంది?

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ తక్కిన నాయకులవంటి వారు కారు. రాజాజీ తమ సంతాప సందేశంలో "భారత దేశం ఒక మహా మేధావిని పోగొట్టుకున్నది" అని అన్నప్పుడు, అందులో ఉన్న అర్థం ఇది. చాలామంది రాజకీయ వేత్తలు పరిమితమైన దృష్టి కలిగి తత్కాల సంబంధమైన సమస్యలతో పేగిపోతూ ముందు చూపుతో వ్యవహరించలేక పోతుంటారు. తత్కాల సమస్యలను, దూర లక్ష్యాలతో సమన్వయం చేసి, ప్రజకు దారి చూపించగల దక్షులు అట్టే మంది ఉండరు. ఇందుకు వలసిన హంగులు వేరు. ఆ హంగులన్నీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ యందు ఉన్నాయి. గనుకనే రాజాజీ వంటి మేధావి కూడా ఆయన్ను మహామేధావి అనడం సంభవించింది.

అసలు జనసంఘం చరిత్ర చూస్తే, దానిని ఒక మహా సాధనగా పండిట్ దీనదయాళ్ ఎట్లా నిర్మించుకొంటూ వస్తున్నదీ అర్థం కావడమే గాక, ఆయన వ్యక్తిత్వలక్షణంగూడా గోచరం అవుతున్నది. జనసంఘం కార్యదర్శిగా, ఇప్పుడు అధ్యక్షుడుగా ఆయన పార్టీని దిద్దినందుకు భారత రాజకీయ చరిత్రలోను అనువమానమైన సంగతి. డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చివరి రోజులలో ఈ పార్టీ జన్మ ఎత్తింది. ఆ తర్వాత అనతి కాలంలో దేశంలో అది శక్తివంతమైన రాజకీయ పక్షంగా రూపుగట్టింది. ఇందుకు కారణం ఏమిటి ?

జనసంఘం విధానాలను, సిద్ధాంతాలను విమర్శించేవాళ్లు చాలామంది ఉన్నారు. నిజంగా విమర్శించతగిన అంశాలు గూడా ఆ పార్టీ పద్ధతుల్లో కొన్ని ఉండవచ్చు. అటువంటి స్థితి అన్ని పార్టీలయందు ఉంటుంది; ఉంది అందువల్ల ఇది పెద్ద విషయం కాదు. పెద్దవిషయం ఏమిటంటే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కొంతకాలానికి ఆవిర్భవించిన ఈ పార్టీ, నాలుగు జనరల్ ఎన్నికలు అయ్యేవేళకు దేశంలో బృహత్తరమైన పక్షంగా ఎట్లా రూపు కట్టింది ?

ఈ విషయాన్ని ఇట్లా ఆలోచించినప్పుడు శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వంటి నిజాయితీపరులు, నీతిపరులు, నిష్కల్మష వర్తనుల త్యాగాలు, కార్యకర్తృత్వం, మేధాసంపత్తి, అన్నింటికంటే వారి నిష్కల్మష జీవనం ఇందుకు కారణాలు అయినట్లు విదితం అవుతుంది. అటువంటి నాయకులలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అగ్రగణ్యుడని ఇప్పుడు ఆయన్ను గురించి వివిధపార్టీల నాయకులు, పెద్దలు చెబుతున్న మాటలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పిడి రాజకీయవేత్త కాదు. ఆయన అంతర్దృష్టి గల మనీషి, రచయిత. కాలికట్‌లో జరిగిన జనసంఘం మహాసభలో ఆయన అధ్యక్షోపన్యాసంలో ఉత్తమ రాజనీతిజ్ఞుడికి ఉండవలసిన పట్టు విడుపు, నయవైశారద్యం, మేధాదక్షత, నాయకిత్వ లక్షణం అన్నీ ప్రస్ఫుటమై గోచరించాయి. ప్రజలలో తిరిగి, వారి కష్ట సుఖాలను తమవిగా అనుభవించిన నాయకులకు మాత్రమే సాధ్యపడగల ఉత్తమ సమన్వయ పథం ఆయన ఆ ప్రసంగంలో నిభృతమైవుంది. అటువంటి నాయకులకు వారికి వారు ప్రధానం కారు. వారికి దేశము, దేశ ప్రజలు, దేశ సంస్కృతి, జాతి జీవనము, జాతి మనుగడ, క్షేమము— ఇదే ప్రధానం. అందుకే వారు నిష్కామ కర్మయోగుల పద్ధతిలో దేశసేవ, ప్రజాసేవ చేసి తమ్ము తమ్ముగాక ప్రజలలో తమ్ము చూచుకొని తరిస్తారు. వారు మహానాయకులు. పండిట్ ఉపాధ్యాయ అటువంటి నాయకులు.

అటువంటి నాయకుణ్ని దేశం ఇప్పుడు కోల్పోయింది. కోల్పోయి దుఃఖిస్తున్నది. దుఃఖించవలసిందే; కాని పుత్తమ నాయకులు ప్రారంభించిన పని యందు మాత్రం ప్రాలుమాలరాదు. వారు ఏపనితలపెట్టి జనజీవితంలో భాగస్వాములైనారో, ఆ పనిని విస్మరించక కొనసాగించగలిగితే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది. పుత్తమ నాయకులకు దేశోద్ధరణం, ప్రజోద్ధరణం తప్ప వేరే లక్ష్యం వుండదు. పండిట్ దీన్‌దయాళ్ లక్ష్యం గూడా అదే. ఆ లక్ష్యం కోసం అంతా పనిచెయ్యగలిగితే, కర్మయోగి అయిన ఆయన ఆత్మ సంతృప్తి చెందుతుంది; ఆయన ఆత్మ శాంతిస్తుంది.

రాష్ట్ర ఆదాయం అభివృద్ధికి మార్గాలు

రెవిన్యూబోర్డు అన్వేషించాలని శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : రాష్ట్రంలో రెవిన్యూ ఆదాయం వృద్ధి చేయడానికి మాత్రమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక స్థితిని అభివృద్ధి చేయడానికి మార్గాలను ఆలోచించేందుకు పూనుకోవాలని రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు నేడు రెవిన్యూ బోర్డును కోరారు.

కేవలము భూమిశిస్తు, ఎక్సైజు సమాలు చేసే సంస్థగా మాత్రమే అర్థింపని చేయరాదనీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుచేసేందుకు ప్రణాళికలు తయారుచేసే ఏజన్సీగా రెవిన్యూ బోర్డు వ్యవహరించాలనీ మంత్రి విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసు (కార్య నిర్వాహక శాఖ) అసోసియేషన్ వార్షిక మహాసభకు మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, భస్తు సేవ రణకు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అజమాయిషీ వహించేందుకు ప్రతి నాల్గు అయిదు గ్రామాలకు ఒక సంస్థను రాష్ట్రంలో ఏర్పాటుచేస్తే ఎలావుంటుందో పరిశీలించవలసిందిగా శ్రీ రాజు సమావేశంవారిని కోరారు.

గ్రామ పరిపాలన సమర్థవంతంగా లేకపోవటంవలన, గ్రామోద్యోగులకు శిక్షణ నిర్వహింపబడనందువలన, వారి కృషిని పై స్థాయిలో పరిశీలించుటకు ఒక వ్యవస్థ అవసరమని రెవిన్యూమంత్రి పేర్కొన్నారు.

పంచాయతీరాజ్య వ్యవస్థ ఏర్పాటులో సాధారణ పరిపాలన, అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణ రెండూ విడదీయటం జరిగిందనీ, అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం ఆరంభం అయి చాలాకాలం గడిచిందనీ, ఇప్పుడు ఆర్థికాభివృద్ధివరంగా ఆలోచించదగిన సమయం వచ్చిందనీ ఆయన అన్నారు.

ఆందోళన వైఖరి విడనాడవలసిందిగా సివిల్ సర్వీసు సంఘాలకు మంత్రి సలహా ఇచ్చారు. అయితే ఆందోళనలకు వారు దిగవలసి వచ్చే పరిస్థితి లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవటం జరగాలని ఆయన అంగీకరించారు.

రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ వి.కె. రావు మాట్లాడుతూ తమ సర్వీసు తొలి రోజుల్లో రెవిన్యూ బకాయిలు చాలా అరుదుగా ఏర్పడేవనీ ఇప్పుడు భూమిశిస్తు బకాయిలు అంతులేనివి ఈ విషయం గట్టిగా ఆలోచించాలనీ అన్నారు.

నిబంధనలను పర్తింపజేయటంలో ముందుగా ఆలోచించటం అవసరమనీ, అనవసరముగా జరిగిన పనే తిరిగి జరగవలసిన విధంగా నిబంధనలు అమలుచేయరాదనీ శ్రీ వి.కె. రావు ఆఫీసర్‌లకు విజ్ఞప్తిచేశారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బ నరసయ్య మంత్రికి స్వాగతం చెప్పి, డిప్టీ కలెక్టరులనుంచి ఐ.ఎ.ఎస్.కు ప్రమోటుచేయటానికి కోటాను 50 శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

నిబంధనలకు నిర్వచనం తీరు

ప్రభుత్వంలో పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : సెలవు అనంతరము పనిలో ప్రవేశించిన ఒక అధికారిని, తాను పనిలో ప్రవేశించిన సమయములో జీవించి ఉన్నట్లుగా సర్టిఫికేటు సమర్పించవలసినదిగా ఆదేశించబడిన ఉదంతం ఇక్కడ తెలియవచ్చింది.

రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ వి.కె. రావు విషయంలోనే ఇది జరిగింది. అనాలోచితంగా నిబంధనలు పర్తింపజేయబడుతున్న సందర్భాలకు ఒక ఉదాహరణగా ఆయన తమకు జరిగిన అనుభవం ఒకటి వివరించారు.

సెలవు పిమ్మట డ్యూటీలో ప్రవేశించి తాము సెలవు కాలానికి రావలసిన జీతం బిల్లును సమర్పించామనీ, తాను జీవించి ఉన్నట్లు సర్టిఫికేట్ లేదన్న కారణాన ఆ బిల్లు తిప్పి పంపబడిందనీ ఆయన వెల్లడించారు.

అగ్నిప్రమాదంలో పది మంది పిల్లల దుర్మరణం

ఫ్రాంక్లిన్, ఫిబ్రవరి 12 : నిన్న ఇక్కడ అగ్నిప్రమాదంలో ఒక ఇల్లు, ఆహుతి అయిపోయిన సందర్భంలో ఆ ఇంటిలోగల పది మంది అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు దుర్మరణం పాలయినారు. వీరంతా ఒకటినుంచి 13 సంవత్సరాల మధ్య వయస్సుగలవారు. 24 సంవత్సరాల వయస్సుకల మరొక వ్యక్తి మృత దేహంకూడా మంటలలో కానవచ్చింది.

నిన్న అర్ధరాత్రి ఆ గృహానికి నిప్పు అంటుకొని మంటలు లేచినప్పుడు ఆ పిల్లల తల్లి లేచి వారినందరిని అప్పటికే ఇంకా మంటలు వ్యాపించకుండా ఉన్న రెండవ అంతస్తులోని ఒక గదిలోనికి తీసుకువెళ్లి, అక్కడనుంచి బయటకు దూకి వెయవలసినదిగా పిల్లలను కోరింది. ఎలా దూకాలో చూసే ఉద్దేశంలో తాను ముందుగా కిందకు దూకింది. దాని భయభ్రాంతులైన పిల్లలు ఆమెను అనుసరించలేకపోయారు. ఫలితంగా అగ్నికి ఆహుతి అయిపోయారు.

సింహావలోకనం:

ప్రపంచ రాజ్యాల అభివృద్ధి: భారత్ కర్తవ్యం

శ్రీ దిలీప్ ముఖర్జీ

నిబంధ విధానం ఉచ్ఛదశలో ఉన్న రోజుల్లో ప్రపంచ వ్యవహారాలలో భారత దేశం నిర్వహిస్తూ వచ్చిన భూమికలో విశాల దృక్పథం కనబడుతుండేది. భారత దేశం జాతీయ ప్రయోజనాలకు కృషిచేస్తూ, దానితో చేర్చి అంతర్జాతీయ ప్రయోజనాలను సాధించటానికి పాటుపడుతుండేది. ఈనాడు భారత్ ఇటువంటి భూమికను నిర్వహించటం మానివేసింది.

ఇందుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి బైట వ్యాపకాలను చక్కబెట్టుకునే తీరిక లేనంతగా స్వదేశంలోని ఇబ్బందులు పెరిగిపోయాయి. కాని మళ్లా ఇటువంటి భూమికను నిర్వహించడానికి భారతదేశానికి ఈ నాడు అవకాశం లభిస్తున్నది. న్యూఢిల్లీలో జరుగుతున్న ద్వితీయ అంక్టాడ్ మహాసభలు ఇట్టి అవకాశాన్ని అందజేస్తున్నాయి. వ్యాపారం, అభివృద్ధి విషయాలలో స్వంత శ్రేయస్సు మాత్రమే కాకుండా తక్షణం అనేక మార్గాలలో ఉమ్మడి సంబంధాలను నెలకొల్పడానికి కూడా పాయపడే వివేకవంతమైన విధానాల కొరకు భారత్ కృషిచేయగలదు. అందుకు భారత్ మంచి స్థానంలో ఉన్నది.

దురదృష్టవశాత్తు ప్రపంచ వ్యాపార సమస్యలు భారత్‌కు కొంత ఎడంగా ఉన్నాయి. మనం ఆర్థిక రాజనీతిలో కొత్త భూమికను నిర్వహించే ముందడుగు చేయాలంటే ఈ మూల అవరోధాన్ని ఎదురొన్కవలసి వున్నది.

మనకు సురక్షితమైన మార్కెట్లు ఉన్నది. ఆ విషయం చాలా పెద్దది కూడా. ఈ స్థితిలో పూర్తిగా జాతీయ దృక్పథంలో తప్పించి వాణిజ్యం, అభివృద్ధి తాలూకు సమస్యలను గురించి ఆలోచించడానికి భారతదేశానికి ఎటువంటి పోత్సాహం లేకపోయింది. తన విషయాలు మాత్రమే చూసుకునే పరిస్థితి ఇప్పుడు అంతం అవుతున్నది. ఇది సంతోషించాల్సిన విషయం. పరిస్థితుల ప్రాబల్యం వల్ల, కొన్ని ముఖ్యమైన సమస్యలన.—రాజకీయమైనవి, ఆర్థికమైనవి కూడా—అదే మాదిరి పరిస్థితులలో ఉన్న ఇతర దేశాలతో చేతులు కలపటం ద్వారా తప్ప పరిష్కరించలేమని నానాటికి అధికంగా గుర్తించటం జరుగుతున్నది.

భారతదేశం యొక్క ఇటీవలి ఆలోచనా దోరణిలో ఈ వైఖరి కనబడుతున్నది. రెండవ అంక్టాడ్ మహాసభల తాలూకు అనుభవం ఈ వైఖరిని పటిష్టంచేసే తీరాలి. ఈ మహాసభలు ప్రారంభమై ఆస్ట్రేలియాలు కాకపోయినప్పటికీ పరమాన దేశాలు అభివృద్ధి చెందిన రాజ్యాల సహాయాన్ని తీసుకోవటమే కాకుండా తమలో తాముకూడా సహాయం చేసుకోవాలని స్పష్టమైంది. దీనినుండి ఒక పాఠాన్ని నేర్చుకోవాల్సి వున్నది. మూడో ప్రపంచంలో భవిష్యత్, మైత్రి సంబంధాలు, మాటలలో చూపించే సానుభూతిపైన కాకుండా పరమాన దేశాల క్రియలో ఎరవ్వరం చేసుకునే సహాయంపై ఆధారపడి వుంటాయి.

భారతదేశానికి పెద్దవిపణి వున్నది. అందువల్ల పలు ఇతర దేశాలకన్నా భారత్‌తోటి పరమాన దేశాలకు ఎక్కువ సహాయం చేయగల స్థానంలో ఉన్నది. ఇతరదేశాలకు ఎంత ఎక్కువ సహాయం చేస్తే అంత ఎక్కువ సహాయం భారత్‌కు లభిస్తుంది. ఈ సహాయం భాగస్వాములనుండి మాత్రమే కాకుండా ప్రపంచ రాజ్యాలనుండి కూడా లభిస్తుంది. ఇది జపాన్ వైఖరి. భారతదేశం ఈ మార్గాన్ని అనుసరిస్తే అది భారత్‌కే లాభం.

మరో మార్గంలో కూడా సహాయం చేయగానికి భారత్‌కు ఎంతో చక్కని అర్హత ఉన్నది. భారత్ ఉన్న స్థానం ఈ అర్హతను యిస్తున్నది. భారతదేశం పారిశ్రామికంగా పరిపక్వాన్ని పొందింది. దేశంలో భారీ ఇంజనీరింగు పరికరాల ఫ్యాక్టరీలు నెలకొన్నాయి. దీనితోపాటు దేశం ఆర్థికంగా వెనుకబడి వున్నది. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి కనీస స్థాయిలో ఉండటం ఆర్థికంగా వెనుకబడి వుండటానికి కారణం. పూర్తి ప్రాజెక్టులకు రానురాను మరింత తక్కువ సహాయం అవసరమయ్యే స్థితిని దేశం సాధించగలదు గా చేరుకుంటున్నది. భారత్ ఇప్పటి కింకా ఆహారం కోసం, ఎరువులకోసం ఇతర దేశాలను అభ్యర్థిస్తూ వుండవచ్చును. కాని అది వేరే విషయం. భారత ఆర్థిక వ్యవస్థలో పరస్పర విరుద్ధమైన ఇటువంటి అంశాలు ఉన్నాయి. ఈ వైరుధ్యాలు అదే స్థాయిలో అభివృద్ధి వ్యవహారాలను గురించి ఈ కొసనుంచి ఆ కొస వరకు అమూలాగ్రంగా ఇతర దేశాలతో మార్పాడే సామర్థ్యాన్ని భారతదేశానికి కలిగిస్తున్నాయి.

ఉదాహరణకు సరుకుల ఎగుమతులు ఉన్నాయి. సరుకుల ఎగుమతుల పైనే పూర్తిగా ఆధారపడివున్న దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవో తెలుసుకోవటానికి భారత్‌కు అవి ముఖ్యమైనవి. ప్రపంచ వ్యాపారంలో తగు స్థానాన్ని సంపాదించటానికి భారత్ అన్వేషణ సాగిస్తున్నది. ఈ అన్వేషణ రానురాను మరింత ఎక్కువగా ఉత్పత్తి సరుకులపై ఆధారపడుతుంది. అందువల్ల మార్కెట్టులో ప్రవేశానికి సంబంధించిన సమస్యలలో భారత్ పెద్ద పణాన్ని ఒడ్డవలసి వున్నది. భారత్ సహాయం అడుగుతూ వుంది. సహాయం తనుకుంటూనవుంది. ఆశరుకుపోతే భారత్‌లో మిశ్రమ ఆర్థికవ్యవస్థ ఉన్నది. భారత్‌కు అటు పెట్టుబడిదారీ రాజ్యాలతో సమ, ఇటు సోషలిస్టు రాజ్యాలతోనూ గట్టి సంబంధాలు ఉన్నాయి. భారత్‌కు ఎనక్కిక్కల విషయాలు ఎంత విస్తారంగా ఉన్నాయంటే అభివృద్ధికి సంబంధించిన రాజనీతిలో ప్రధాన పాత్ర సమర్థవర్తిత్వ భూమికను నిర్వహించగల అవకాశమైన అర్హత భారత్‌కు లభిస్తున్నది. భారత స్వంత ప్రయోజనాలు ఎంత విభిన్నంగా ఉన్నాయంటే ప్రపంచ సమాజంలోని అన్ని వర్గాలలో భారత్‌కు ప్రవేశం లభిస్తుంది.

ఈ దృష్టితోచూస్తే అంక్టాడ్ సభలలో భారతదేశం యొక్క కర్తవ్యం అభిప్రాయ భేదాలను తొలగించి సంఘర్షణలను సర్దుబాటు చేయటానికి కావలసిన రాజనీతిజ్ఞతను ప్రదర్శించటం అనిపిస్తుంది. సుస్థిరమైన పరిస్థితులలో ప్రపంచం అర్థికంగా అభివృద్ధి చెందటం భారత్‌కు ఎంతో అవసరం. ఇది శాంతి, సమతౌలనాలకు భారత్ సాగిస్తున్న అన్వేషణకు అనుగుణంగానే ఉన్నది. ఇంతవరకు ఆర్థిక లక్ష్యాలను, రాజకీయ లక్ష్యాలను వేర్వేరుగా సాధించటానికి ప్రయత్నించారు. ఇది రెండింటికీ చెరుపు చేసింది. ఈ రెండు రకాల లక్ష్యాలను సంలీనం కావించే వైఖరిలో ఆలోచించాలి. ఇందుకు అంక్టాడ్ సభలు వాంది కావచ్చును. అంక్టాడ్ సభల సన్నాహాలలో సభల దిన దిన కార్యక్రమాలలో అర్థికమంత్రిత్వశాఖలు, విదేశాంతశాఖ కార్యాలయం కలసి పనిచేయాల్సి రావటంలో సమన్వయానికి ఒక నమూనా ఏర్పడుతున్నది. ఇది భవిష్యత్తుకు శుభాన్ని సూచిస్తున్నది.

అంక్టాడ్ సభల ముందున్న అనేక సమస్యలలో పలుదేశాలకు అనక్తికర సమస్య ఒకటి ఉన్నది. అది సరుకుల వ్యాపారానికి సంబంధించిన సమస్య. పర్యవసాన దేశాలు ఎగుమతుల ద్వారా చేసే ద్రవ్యార్జనకు సాటికి ఎగుమతులు లేక అంతకుమైన సరుకుల ఎగుమతుల నుండి లభిస్తున్నది. ధరలు తగ్గినా కనిపిస్తే ఎగుమతిదార్లు అందోళన పడుతున్నారంటే ఇదే కారణం. ధరలు తగ్గటానికి ఒక కారణం తేయాకు విషయంలో మాదిరిగా లభ్యసరలకన్న అతిత్వరగ ఉత్పత్తి పెరిగిపోవటం. లేదా ప్రత్యామ్నాయాలను కనిపెట్టడంలో ఆ సరుకు ఆ సరాలు తగ్గిపోతున్నాయి. ఇందుకు జనపనార ఉదాహరణ.

పర్యవసాన దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు సరిసమానంగా ఈ దోరణిని అరికట్టటానికి ఏదోఒకటి చేయాల్సిన అవసరం కనబడుతున్నది. కాని క్రియలో చేస్తున్నదేమో కనబడదు. ఈ నాడు విక్రయాన్ని, ధరలను క్రమబద్ధం చేయటానికి సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందాలు వాటిలగు సరుకులమధ్య మాత్రమే ఉన్నాయి. ఇందులకు అభివృద్ధి చెందిన దేశాలే లాభదాయకంగా తెచ్చిపెడుతున్నవాళ్లనం ఒకకారణం. అమెరికా, బ్రిటన్ దేశాల మధ్య అప్పటికప్పుడే కలుపుకు దేశాఫీ (బ్రేక్ ఫాస్ట్ కాఫీ)ని తయారు చేసే వారిమధ్య పోటీ వచ్చినందువల్ల కాఫీ ఒప్పందం పొడిగింపబడకుండ ఉండిపోయింది. కాని ఇంత ముఖ్యమైనదే మరొకకారణం ఉన్నది. అది ఉత్పత్తిదార్లు గిరాకీప్రియాలకి రాలేక పోవటం.

ఉదాహరణకు భారత్, సింహళదేశాలు తేయాకు విషయంలో సమిష్టి ఒప్పందాన్ని కుదుర్చుకోవటానికి ప్రయత్నిస్తున్నాయి. రాజకీయ స్థాయిలో పరస్పరం సహకరించుకోవాలనే నిర్ణయం తీసుకున్నప్పటికీ ఇది అంత తేలికైన విషయం కాదని బయటపడుతున్నది. భారత్ తనకు ఎంతవరకు వీలుంటే అంతవరకు సరుకు దేశానికి పాయంచెయ్యాలని నూచిస్తే అది స్పష్టంగా కనబడుతున్నప్పటికీ అయాస్తే నోటతో చెప్పేట్టు అవుతుంది. కాని తమసమస్యను ఇంతకన్న లోతుగా పరిశీలించాలి. అది దీనికన్న ముఖ్యమైన విషయం భారత్, సింహళ దేశాలు ధైపాక్షికమైన వ్యాపారం తిసుకోవటం ద్వారా కాని, విస్తృతమైన అంతర్జాతీయ కృషి ద్వారా కాని తేయాకు ధరలను సుస్థిరం చేస్తే పరిపోతుంది. సింహళం వంట దేశాలకు ఎగుమతి ఆర్థిక క్రమేపి పెరుగు తుండాలి. ధరలను సుస్థిరం చేయటంతో ఎగుమతుల ఆర్థిక తప్పకుండా పెరుగుతుందని చెప్పలేం.

అదనపు ఆర్థిక సహాయం (సప్లిమెంటరీ ఫైనాన్సింగ్) ఉద్దేశం ఈదేశాలకు అమితమైన ఆసక్తిని కల్గించటానికి కారణం ఇదే. ప్రథమ అంక్టాడ్ మహాసభల్లో బ్రిటన్, స్వీడన్ దేశాలు ఈ ఉద్దేశాన్ని ప్రతిపాదించాయి. తర్వాత ప్రపంచ బ్యాంకు దానిని విస్తరించింది. ప్రపంచబ్యాంకు సమర్పించిన పథకం, అంగీకరింపబడిన ఒక అభివృద్ధి ప్రణాళిక ప్రాతిపదికగా ఒకచోట ఎగుమతి ఆదాయానికి సంబంధించిన వివరాలను తయారు చేయటానికి, చేరొక చోట దిగుమతి అవసరాలను లెక్క చేయటానికి ఉద్దేశిస్తున్నది. ఎగుమతి సంపదను ఆశించినట్లు పెరగకపోయిన, అలోటును కొంతవరకు భర్తీ చేయటానికి దీర్ఘకాలిక ఋణాల రూపంలో అదనపు నిధులు పెట్టుబడి లభిస్తుంది కాబట్టి అభివృద్ధికి పూర్తిగా ఆటంకం కల్గదు.

ఈ ఉద్దేశం వర్తమాన దేశాన్నిటికి ఆసక్తిని కలిగిస్తుంది. కాని సింహళం వంట ఇన్టెన్సివ్ టైప్‌తోనే ఆర్థిక వ్యవస్థలు కల దేశాలకు వంట ఇన్టెన్సివ్‌గాతోనే ఆర్థిక వ్యవస్థలు కల దేశాలకు ఇదివరకంత ఆసక్తిని కలిగిస్తుంది. ఇటువంటి నిధులు లభ్యమైనప్పుడు వాటిని మొట్ట మొదట సింహళం వంట దేశాలకు యివ్వాలి. భారత్, మరికొన్ని దేశాలు ఈ ఉద్దేశాన్ని సమర్థించాయి కాని గట్టిగా బలపరచ ఇచ్చినంత నిధులు లభ్యమైనప్పుడు వాటిని మొట్టమొదట సింహళం వంట దేశాలకు యివ్వటం ఎగుమతి ఆదాయం తగ్గిపోతున్నదనే భయం ఇందుకు కారణమై ఉండవచ్చును. ఈ భయం ఉత్తదికాదు. కాని స్వప్రయోజనాలను చూసుకునే సంకుచిత దృక్పథంతో వ్యవహరిస్తే సమస్యను ఉత్పన్నం చేసినట్లవుతుంది. అదికాస్తా నెరవేరకుండా పోతుంది.

అంక్టాడ్ నలుగు పంచవర్షాల క్రితం ఏర్పడింది. అప్పటినుండి అంక్టాడ్ గట్టిగా నిలబడటానికి కారణమైన ప్రధానాంశం ఒకటి ఉన్నది. అది ఎక్కువ దేశాలు ఒకటి కావటం. అది ఎక్కువ దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నది. (ఇప్పుడు 87 మంది రాజ్యాలకు సభ్యత్వం ఉన్నది.) పరిస్థితి వర్తమాన రాజ్యాలు స్వేచ్ఛగా అంటుపెట్టుకుని ఉంటాయి. ఈ సమన్వయత, ఒకేధ్యేయం, వర్తమాన రాజ్యాలు అంక్టాడ్‌ను శ్రద్ధగా పట్టించుకునేట్లు చేశాయి. అన్ని రాజ్యాల ఉమ్మడి శ్రేయస్సుకు తనమైక్యతను నిలబెట్టుకోవాలి. కాని రాజ్యాలు పూర్తిగా తమ స్వంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉపాయాలను వెదుకుతే ఇది సాధ్యం కాదు.

సరుకుల సమన్వయపట్ల విశాల దృక్పథం వ్యాపరించినప్పుడు మాత్రమే భారత్‌వంట దేశాలకు ఉత్పత్తి సరుకులు, కొంతవరకు ఉత్పత్తి అయిపడిన సరుకుల మీద యింటి 77 రాజ్యాల బృందంలో మద్దతును సంపాదించగలవు. బదులు పుచ్చుకోకుండ పరిపక్వత చూపించకుండ టారిఫ్ సుంకాలు తగ్గించే ఉద్దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాలు వర్తమాన దేశాలకు విస్తరింపజేయుచున్నాయి. అవి కొద్ది దేశాలకు మాత్రమే ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. మిగిత దేశాలకు ఆ సరకులలో చెప్పుకోదగ్గ ఎగుమతులుకలిగి కనుమానుపేరలో ఎక్కడ వాటికి విస్తృతమైన ఎగుమతులు ఉండవు. ఆ దేశాలు ప్రయోజనం పొందేకొద్ది దేశాలతో పోటీకరించటానికి సుముఖంగా ఉంటాయి. అన్నది ఆ కొద్ది దేశాలు వాటి కొరకు నిర్ణయం చేయటానికి సిద్ధపడతాయో దానిపై ఆధారపడివున్నది.

ఈ సందర్భంలో రెండు అవకాశాలను గురించి పరిశీలించాలి. ఈ అల్పసంఖ్యాక రాజ్యాలు సంపన్నంగా లేని అధిక సంఖ్యాక రాజ్యాలకు టారిఫ్ సుంకాలను తగ్గించటానికి సుముఖంగా ఉంటాయా? వర్తమాన దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు ఏ విధమైన టారిఫ్ తగ్గింపు సౌకర్యాలు యివ్వాలో ఆ విధమైన సౌకర్యాలు ఇవ్వటానికి సిద్ధపడతాయా? ఉత్పత్తి సరుకుల మీద అయితే, వర్తమాన దేశాల మధ్య అన్ని తరగతులకు చెందిన సరుకుల వ్యాపారం ఇంకా ఎక్కువగా జరగాల్సిన అవసరం స్పష్టంగా కనబడుతున్నది. అంక్టాడ్ సెక్రటరీయేట్ సూచించిన విధంగా వర్తమాన దేశాలతమలో తాము జరుపుకునే వ్యాపారం, అభివృద్ధి చెందిన రాజ్యాలతో అవి జరుపుతున్న వ్యాపారం కన్న నెమ్మదిగా పెరుగుతున్నది.

* * *

సహాయానికి సంబంధించిన వాతావరణం ఎంతమాత్రం బాగుండని సమయంలో అంక్టాడ్ ఢిల్లీలో సమావేశం అవుతున్నది. జాతీయాదాయంలో శాతం చొప్పున చూస్తే 1966లో నిధులు రావటం 1960 అంతరం కనిష్ట స్థాయికి తగ్గిపోయింది. 1960 లో సమితి సర్వప్రతినిధి సభ ఏర్పాటుచేసిన లక్ష్యం 1 శాతం. అమెరికా, బ్రిటన్ వంటి పెద్ద ఋణదాత దేశాలకు విదేశీ వ్యాపారానికి సంబంధించిన చెల్లింపుల విషయంలో ఇబ్బందులు పెట్టుకున్నాయి. ఈ పరిస్థితిలో ఈ పెద్దదేశాలవిషయంలో అంక్టాడ్ చేయగల్గింది మీదేలేదు.

అందువల్ల ఇప్పుడు దృష్టిని సహాయం యొక్క స్థాయినుండి సరళ్ళ సహాయం తాలూకు పరతులపైకి మరల్చాలి. ఈ విషయంలో భారతదేశానికున్న ఆసక్తి భారత వర్షంలో స్పష్టంగా కనబడుతున్నది. కాని ఉదారమైన పరతులకు సర్వసామాన్యమైన విజ్ఞప్తి చేయటం కాకుండా అన్నిటికన్నా తక్కువ అభివృద్ధి చెందిన రాజ్యాలను ప్రత్యేకంగా చూచాలని విజ్ఞప్తిచేస్తే భారత్‌కు తగు యోగం ఉంటుంది. ఈ దృక్పథాన్

దీనదయాళ్ ఉపాధ్యాయ మృతి

రాష్ట్రపార్టీ నాయకులసంతాపం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ మరణ వార్త జంటనగరాలలోని జనసంఘ్ వర్గాలకు సంతాపాన్ని కలుగజేసింది.

ఈ సందర్భంగా సిటీ జనసంఘ్ కార్యాలయంపై పతాకాన్ని సగానికి అవనతం చేశారు.

శ్రీ ఉపాధ్యాయ అంత్యక్రియలలో పాల్గొనేందుకుగాను ఆంధ్రప్రదేశ్ జనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నేటి సాయంకాలం ఢిల్లీ వెళ్లారు. శ్రీ ఉపాధ్యాయ మరణవార్త అనుకు దిగ్భ్రాంతి కలిగించిందనీ, ఈయన మరణం దేశానికి తీరని లోటనీ ఆయన అన్నారు. ఈయన మరణానికి రాజకీయకుట్ర కారణమన్నఅనుమానాన్నిఆయనవ్యక్తం చేశారు.

కానసుమంతి సభ్యుడు శ్రీ ఎం.వి. రామారావు సంతాపం తెలుపుతూ, భారతమాత ఒక గొప్ప పుత్రుని కోల్పోయిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతు రక్షణ సంఘం కన్వీనర్ శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు విడుదల చేసిన వ్యక్తంచేసూ , శ్రీ ఉపాధ్యాయ మరణ పరిస్థితులు అనుమానాలకు దారితీస్తున్నాయి గనుక కటు దిట్టమైన దర్యాప్తు చేయవలసిన అవసరమున్నదన్నారు.

శ్రీ ఉపాధ్యాయ మరణంపై న్యాయవిచారణ జరపాలిరాష్ట్ర జనసంఘబాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ కొర్లిపర్తి వెంకటేశ్వరరావు,రాష్ట్రసార్వజనీన సంయుక్తకార్యదర్శి శ్రీ టి. ఎస్. రాజు ప్రభుత్వాన్ని కోరుతూ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

విజయవాడ పట్టణ ఎస్. ఎస్. పి సంతాపం

విజయవాడలో పట్టణ సంయుక్త సోషలిస్టు పార్టీ నేడు శ్రీ సి.హెచ్.పి. రామం అధ్యక్షతను అత్యవసర సమావేశం జరిపి శ్రీ ఉపాధ్యాయ మరణంపట్ల సంతాపం తెలుపుతూ ఈ సంఘటనపై పూర్తి దర్యాప్తు జరపాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

హిందీ విద్యార్థి సంఘంవిచారం

ఆంధ్రప్రదేశ్ హిందీ విద్యార్థి సంఘం నేడు శ్రీ ఉపాధ్యాయ మరణానికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

జన సేవా సమితికూడా సంతాపాన్ని వ్యక్తం చేసింది.

ఉపాధ్యాయ కు రాష్ట్రపతి ప్రధాని ప్రభృతుల శ్రద్ధాంజలి

భౌతికకాయంపై పుష్పగుచ్ఛాల సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేటి ఉదయం 10—20 గంటలకు శ్రీ అతుల్ బిహారీ వాజపాయీ గృహానికి వెళ్లి, శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ కూడ శ్రీ వాజపాయీ గృహానికి వెళ్లి శ్రీ ఉపాధ్యాయకు శ్రద్ధాంజలి ఘటించారు.

లోకసభ సభాపతి శ్రీ ఎస్, సంజీవరెడ్డి శ్రీ ఉపాధ్యాయ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచారు.

ఉదయంనుంచి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు,ప్రజలు అసంఖ్యాకంగా శ్రీ వాజపాయీ గృహానికి వస్తున్నారు.

అకాలీదళ్ సంతాపం

అమృత్‌సర్ అకాలీదళ్ (సంత్‌పర్గం) కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై, శ్రీ ఉపాధ్యాయ మరణానికి సంతాపాన్ని తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రస్తుత పరిస్థితులలో దేశానికి ఆయన అవసరం ఎంతయినా ఉన్నదని యీ తీర్మానంలో పేర్కొన్నారు.

సిక్కులకు సంబంధించిన మత విషయాలలో జోక్యం చేసుకోవడాన్ని ప్రోత్సహించరాదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి అవసరమయ్యే చర్యలను తీసుకునేందుకు సర్వాధికారంగలవి అధికారం ఇచ్చారు.

అనకాపల్లి సభలో సంతాపం ప్రకటన

అనకాపల్లి, ఫిబ్రవరి 12 : స్థానిక జనసంఘం అధ్యక్షుడు శ్రీ రాజబహదూర్ అధ్యక్షతన నిన్న సాయంకాలం జరిగిన బహిరంగ సభలో, అఖిలభారత జనసంఘం అధ్యక్షులు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీ సాగి సీతారామరాజు జి.రాధాకృష్ణ శ్రీఉపాధ్యాయను గురించి మాట్లాడారు.

విజయవాడలో హర్తాళ్

విజయవాడ, ఫిబ్రవరి 12 : భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దుర్మరణం పట్ల సానుభూతిగా యీ రోజు పట్టణంలో పలు ప్రాంతాలల్లో, కొన్నిచోట్ల పూర్తిగాను, కొన్నిచోట్ల అక్కడక్కడ హర్తాల్ జరిగింది.

విజయవాడ 1 వ టవునులో యీ హర్తాల్ కొంత విజయవంతంగా కన్పించింది. చోకు వన్న వ్యాపార సంస్థలు 'పస్త్రంత' పూర్తిగా మూసివేయబడినవి. ముఖ్యమైన దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. పాఠశాలలు, కాఫీహోటళ్లు, చుట్టా బీడీ కిళ్లీ సోడా షాపులు, దర్జీ షాపులు, లారీ బ్రోకరు షాపులు యధావిధిగానే నడుస్తున్నాయి.

విజయవాడ 2 వ టవునులో హర్తాల్ అంత విజయవంతంగా కన్పించలేదు. పాఠశాలలు, కాఫీహోటళ్లలో పాటు మండుల షాపులు, వస్త్రాలషాపులు, పాండ్రిషాపులు, వర్క్‌షాపులుకూడా చాలామటుకు పనిచేస్తున్నాయి.రిక్షాలుతదితర వాహనాలు మామూలుగానే నడుస్తున్నాయి.

జంటనగరాలలో హర్తాళ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12 : అఖిల భారత జనసంఘం అధ్యక్షులు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ దుర్మరణానికి సంతాపం తెలుపుతూ జంటనగరాల వర్తకులు నేడు హర్తాల్ జరిపారు.

శ్రీ దీనదయాళ్ మృతికి సంతాపం తెలుపుతూ ఈ మధ్యాహ్నం స్థానిక జనసంఘం వారు చార్మినార్ నుంచి మధ్యాహ్నం సుల్తాన్ బజార్ గడియారం స్థంభం దాకా పూలేగింపు జరుపుతారు. ఉపాధ్యాయ మరణానికి సంతాపం తెలుపుతూ పలువురు వ్యక్తులు సాయంత్రం అక్కడ జరిగే బహిరంగసభలో మాట్లాడుతారు.

ఉపాధ్యాయ మృతికి హర్తాళ్

ఏలూరు, ఫిబ్రవరి 12 : దీనదయాళ్ ఉపాధ్యాయ మృతికి సంతాపసూచకంగా నేడు పెద్దబజారులో పెక్కు దుకాణాలు మూసివేశారు. (స్వ. వి.)

—:o:—

ఉపాధ్యాయ మృతి దర్యాప్తుకు కేంద్రం సహాయం

ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : జనసంఘ అధ్యక్షుడు దీనదయాళ్ ఉపాధ్యాయ మరణించిన పరిస్థితులపై దర్యాప్తు జరిపేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి సహాయం కోరినా కేంద్రం అందజేయగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఉపాధ్యాయ మరణాన్ని గురించి విభిన్న కథనాలు వినవస్తున్న దృష్ట్యా కేంద్ర నేర పరిశోధన విభాగంద్వారా దర్యాప్తు జరిపించాలని పెక్కుమంది సభ్యులు కేంద్రాన్ని కోరినట్టు తెలుస్తున్నది. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కొంత చర్య ప్రారంభించినదని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించినపిదట మాత్రమే కేంద్రం చర్య తీసుకొనగలదని శ్రీమతి గాంధి సమాధాన మిచ్చారు.

అంతకు ముందు పార్టీ కార్యవర్గం గౌహతిలో ఇటీవల జరిగిన అల్లరు, అస్సామేతర ప్రజల ఆస్తులు కోట్లకొంది రూపాయలు నష్టమయిన సంఘటనలను గురించి విలంగా చర్చించింది. పరిస్థితిని ఎదుర్కొనడంలో రాష్ట్రప్రభుత్వం పాత్రను కొందరు సభ్యులు విమర్శించినట్టు తెలుస్తున్నది. కొందరు రాష్ట్ర మంత్రులు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనపై విద్వేషరహితమైన ప్రకటనలు చేయడం ద్వారా ప్రజల ఉద్రేకాలను రెచ్చగొట్టారని, అందువలన పార్టీకంగా వారు కూడా బాధ్యులని కొన్ని విమర్శలు వినవచ్చినవి.

శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ అశోకమెహతా సంఘం కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల ప్రజల మధ్య విభేదాలన్నింటిని పరిష్కరించిందని తాను ఎన్నడూ చెప్పలేదని చెప్పినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో త్రిభాషాసూత్రం

(1 వ పేజీ తరువాయి)

అభాతం యీ చట్టంవలన ఏర్పడే ప్రమాదం వుందనీ, కొందరు అధికారులలోవున్న హిందీ తీవ్రవాదులు అర్థంలేని దేశభక్తిభావంలో హిందీ రాష్ట్రాలలో యువకులకు, ఇతరరాష్ట్రాలవారికంటే ఎక్కువ ప్రయోజనాలు కల్గించటంకోసం యీ చట్టం తెచ్చిపెట్టారనీ, తమ విజ్ఞప్తిలో ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు పేర్కొన్నారు.

"మాకు మాతృభాష కాని వేరే భాషలో ప్రావీణ్యంపై కేంద్ర సర్వీసులలో మాకు రిక్రూట్‌మెంటు అవకాశాలు, అభివృద్ధి, ఆధారపడే పరిస్థితి ఇటీవలి తీర్మానాల వలన ఏర్పడిందని ఎవరయినా గ్రహించగలరు. హిందీ ప్రాంతాల్లో యువకులు పోయిగా తమ మాతృభాషపై ఆధారపడి కూర్చొన వచ్చును. కేంద్ర సర్వీసుల్లో ప్రవేశానికి హిందీ భాషాజ్ఞానం మాత్రమే చాలదనే అంశం ఇంగ్లీషు లభిగా భాషగా హిందీయేతర రాష్ట్రాలకు కావాలనేంత వరకు కొనసాగుతుందని చట్టంలో పొందుపరచిన అంశాన్ని నిష్ప్రయోజనం చేస్తుంది అని కూడా అందరూ తెలిపగా గ్రహించవచ్చు.

"ఈ గంటగోళం తొలగాలి. తిరిగి అందరి మనస్సులలో భద్రతా భావం కల్గించటానికి మేము కొన్ని సూచనలు భాషా విధానంలో కేంద్రం ఆమోదించేందుకు యిందులో పొందుపరుస్తున్నాము.

"ఏ ఒక్క భారతీయ భాషకూ జాతీయ భాషా ప్రతిపత్తి ఇవ్వకూడదు. రాజ్యాంగంలో గుర్తించిన అన్ని భాషలూ సమాన ప్రతిపత్తిగల జాతీయ భాషలుగా గుర్తించబడాలి. "రాష్ట్రాలకూ రాష్ట్రాలకు మధ్య, రాష్ట్రాలకూ కేంద్రానికి మధ్య ఇంగ్లీషు అనుసంధాన భాషగా కొనసాగాలి".

విద్యాలయాలు: రాజకీయ పక్షాలు

(1 వ పేజీ తరువాయి)

ఏదంగా దెబ్బతీసేటటువంటి కార్యకలాపాలు గావించవద్దని బోర్డు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశానికి 53 మంది వైస్ ఛాన్సిలర్లు హాజరైనారు. నేపాల్‌లోని త్రిభువన్ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సిలర్ శ్రీ ఆర్.ఆర్. ప్రత్యేక ఆహ్వానితుడుగా హాజరైనారు.

1968—69 నుంచి ఎస్. సి. సి పరీక్ష అంశంగా చేయడానికి స్థానికసంఘం, విద్యాలయాల విశాలత అంశం చేసిన సిఫారుసులను బోర్డు పునరుద్ధాటించింది.

విద్యను దేశీయం చేయాలని విద్యాసంఘం చేసిన సిఫారుసు త్వరలో అమలుపరచాలని బోర్డు సిఫార్సుచేసింది. వృత్తికోర్సుల పట్టభద్రులు తగు ఉద్యోగాలు సంపాదించుకొనడంలో సహాయపడడానికి చర్యలు గైకొనాలని కూడా బోరు సిఫార్సు చేసింది.

అధ్యయన ప్రణాళికను పునర్వ్యవస్థీకరించేందుకుగాను పరిశ్రమలు, పారిశ్రామిక సంస్థలతో సంధానం ఏర్పరచడానికి చర్యలు గైకొనడం అవసరమని బోర్డు అభిప్రాయపడింది. (యు.ఎస్.ఐ)

మహాశివరాత్రికి

శ్రీశైలం యాత్రికులకు విస్తృతమైన ఏర్పాట్లు

మార్కాపురం, ఫిబ్రవరి 12 : 26—2—68వ తేది మహాశివరాత్రి సందర్భమున శ్రీశైల క్షేత్రంలో యాత్రికులకు చేయవలసిన యేర్పాట్లను గురించి గత నెల ఆఖరువారంనుండి దేవస్థాన ధర్మకర్తల సంఘము అధ్యక్షులు, శ్రీ కె. సి. తమ్మారెడ్డి, సభ్యులు తరచు సమావేశమై చర్చలు జరుపుచున్నారు.

ఈ మహాశివరాత్రి సందర్భంగా జరుగుచున్న కాబట్టి ఒక ప్రత్యేకత కలదు. దీని వలన యాత్రికులు కూడ, గత సంవత్సరముకంటే ఎక్కువ రాగలరని అంచనా వేశారు. కర్నూలు జిల్లాకలెక్టరు శ్రీ ఓ. కె. రావు యాత్రికుల వసతుల విషయములో దేవాలయ అధికార్లతోను, జిల్లా వివిధ శాఖాధికార్లతోను సమావేశములు నిర్వహించి తగు సూచనలు నిచ్చారు. మలాకసారి 15, 16 తేదీలలో సమావేశములు జరుపబడినవి. రాష్ట్ర మంత్రులు శ్రీ యస్. చెంచురామానాయుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి శ్రీ కుచ్చరకర్ర రామలింగరాజగారలు శివరాత్రికి శ్రీశైలంలో మకాం చేయనున్నట్లు దేవస్థానాధికార్లకు సమాచారము అందినది. యాత్రికులకు రాత్రికాలపు గదులు ఏర్పాటు చేయుచున్నారు. 15వ తేదీలోపుగా రిజర్వు చేయించుకొనవలసినదిగా దేవస్థానాధికారులు తెలిపారు. యాత్రికులు వేయిమందివరకు ఉచితముగానుండు శాశ్వత విశ్రాంతి శాలలను 4వంటిని ఏర్పాటు చేశారు. కాంట్రాక్టుపనులను వారికపట్టు, జనరేటరులు మొదలగు సౌకర్యముల ఏర్పాటు చేశారు. ధర్మకర్తలసంఘ సభ్యులు శ్రీ కాల వెంకటసుబ్బయ్య, లిస్టెంటు కమిషనర్ బాలకృష్ణారెడ్డి ఏర్పాట్లను చూస్తున్నారు. (స్వ. వి)

క్రీడారంగం:

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ పోటీలు

రాజమండ్రిలో ప్రారంభం

రాజమండ్రి, ఫిబ్రవరి 12 : కాస్మోపాలిటన్ క్లబ్‌వారు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ పోటీలకు తూర్పు ప్రాంతం డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ నేటి ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు బాపిరాజు స్వాగతం చెబుతూ, పురుషుల విభాగంలో 66 సింగిల్స్, 32 డబుల్స్ఎంట్రీలు, జూనియర్స్ విభాగంలో 26 సింగిల్స్, 12 డబుల్స్ ఎంట్రీలు, బాలుర విభాగంలో 8 ఎంట్రీలు వచ్చాయన్నారు. రుమేనియా భారత జేస్ కప్ ఆటగాండ్రు పాల్గొంటున్నారన్నారు.

శ్రీ సలాంఖాన్ నిర్వాహకులను అభినందించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ హేమాత్ శర్మ నిర్వహణలో పోటీలు జరుగుగా త్వరితగతిని ఒలగడానికి పెక్కు కోర్టులలో పోటీలను నిర్వహిస్తున్నారు. (స్వ.వి)

సూపర్లీగ్ క్రికెట్: భారత్ గెలుపు

న్యూఢిల్లీ, న్యూదిల్లీ, ఫిబ్రవరి 12: భారతక్రికెట్‌జట్టుకు కేంద్ర బోర్డాలజట్టుకు మధ్య ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీలో భారత జట్టు ఇన్నింగ్స్ 32 పరుగులతో గెలిచింది.

రాష్ట్రపతి ప్రసంగం

ఆర్థిక సమస్యలపై ప్రతిపక్షాలతో చర్చ

జాతీయ ప్రాధాన్యతగల ప్రధాన సమస్యలపై అన్నిపార్టీలనాయకులతోను సంప్రదించి, వారి సలహాను తీసుకొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని ఆయన తెలియచేశారు.

అంతర్జాతీయ పరిస్థితి

ప్రపంచ సమస్యలను ప్రస్తావించి, నియంత్రిత సమస్య శాంతియుత పరిష్కారానికి నాందిగా ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను బేషరతుగా నిలిపివేయాలన్న ప్రభుత్వ విజ్ఞప్తిని మరల గుర్తు చేశారు. ఈ సమస్య సైనిక పద్ధతులలోకాక, రాజకీయ పంథాలోనే శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న విశ్వాసం ప్రభుత్వానికి కలదన్నారు.

పశ్చిమాసియా పరిస్థితిని ప్రస్తావించి, అక్కడ న్యాయమైన పరిష్కారం అంగీకారమైన కొలదీ ఈ సమస్య మరింత జటిలం కాగలదని రాష్ట్రపతి హెచ్చరించారు.

ఈ ప్రాంతంలోని ప్రతి దేశమూ శాంతియుతంగా జీవించడానికి, దురాక్రమణవల్ల ఏ దేశమూ ప్రయోజనం పొందకుండా ఉండడానికి వీలుగా న్యాయమైన పరిష్కార మార్గాన్ని కనుగొనే కృషికి భారతదేశం భద్రతా మండలి సభ్యదేశంగా పూర్తి మద్దతు యిస్తూ ఉన్నారు.

ఆహార సమస్య

డ్వార్ హుస్సేన్ తమ ప్రసంగాన్ని ఆహార సమస్యతో ప్రస్తావించి, ప్రస్తుత పరిస్థితులు, యీ సమస్య పరిష్కారానికి దోహదకారిగా ఉన్నాయన్నారు. ఆహార రంగంలో సుస్థిర పరిస్థితిని రూపుదిద్దేందుకు, వీలైనంత ఎక్కువగా ధాన్యాలను సేకరించి, 80 లక్షల టన్నుల మేరకు అంతర నిల్వలను చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు జరుపుతున్నదన్నారు.

ఆహార రంగంలో వీలైనంత త్వరలో స్వయం సమృద్ధిని సాధించే లక్ష్యంతో స్వల్ప సారు అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు.

గత రెండు సంవత్సరాలలోను ఖర్చులు, ధరలు పెరిగి, వ్యవసాయోత్పత్తి తగ్గడం వల్ల మన ఎగుమతిదారులలో పోటీ భావం బాగా దెబ్బతిన్నదన్నారు. అయితే ఆహార ధాన్యాల, పరిశ్రమలకు అవసరమైన ముడి వస్తువుల ఉత్పత్తి పెరుగుతున్నది కనుక వచ్చే సంవత్సరం ఎగుమతులు పెరిగే అవకాశం కనిపిస్తున్నదన్నారు. వర్తమాన ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు మాసాలలోను గత ఏడాదిలో కన్నా ఎగుమతులు హెచ్చాయి. ఇంజనీరింగు పరిశ్రమలకు విదేశాలనుంచి చెప్పుకోతగ్గ ఆర్డర్లు వచ్చాయి. పారిశ్రామికోత్పత్తి పెరిగేకొలదీ, మనం విదేశాలకు ఎగుమతి చేయడానికి ఎక్కువ ఉత్పత్తి చేసే అవకాశం లభించగలదనే ఆశిస్తున్నామన్నారు.

విభిన్న వస్తువుల ఉత్పత్తికి, ఉత్పత్తి అభివృద్ధికి, మార్కెటింగు నైపుణ్యం పెంపుదలకు ఉత్పత్తిదారులకు ప్రభుత్వం సహాయాన్ని కొనసాగించగలదన్నారు.

జాతీయాదాయం పెరుగుదల

వ్యవసాయోత్పత్తి పెరుగుదల వల్ల, 1966—67 లో కన్నా 1967—68 లో జాతీయాదాయం 10.8 శాతం పెరగగలదని రాష్ట్రపతి చెప్పారు. ఇంత ఎక్కువగా ఇంత వరకు యే సంవత్సరమూ జాతీయాదాయం పెరగలేదు.

ఆహార ధాన్యాలు 950 లక్షల టన్నులు పండగలవని అంచనా. అంటే యిది 1966—67లో ఉత్పత్తికన్నా 200 లక్షల టన్నులు అధికం అన్నమాట.

టోకు ధరలు 66—67లో 16 శాతం పెరగగా, 67—68 లో 5.7 శాతం మాత్రం పెరిగాయి.

ఈ ఏడు మొదటి ఏడు నెలలలోను 66—67 లోని మొదటి ఏడు నెలలలో కన్నా ఎగుమతులు 5.7 శాతం పెరిగాయి.

పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో 13 కొత్త శాసనాలను తీసుకురానున్నట్లు రాష్ట్రపతి ప్రకటించారు. వీటిలో కంపెనీల చట్టం సవరణ, ఫార్వర్డ్ మార్కెట్లను క్రమబద్ధం చేయడం, స్వర్ణ నియంత్రణ నిబంధనలను క్రమబద్ధం చేయడం మొదలైనవి ఉంటాయి.

రాష్ట్రపతి తమ ప్రసంగాన్ని ముగిస్తూ, దేశం నేడు ఉత్కృష్టమైన మార్పులు చెందుతున్నదని, ఇందువల్ల, ప్రధాన జాతీయ సమస్యలను పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉంచవలసిందని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశారు.

ధరలు

రాష్ట్రపతి తమ ప్రసంగంలో ఇంకా యీ క్రింది విషయాలను పేర్కొన్నారు:

ధరల స్థిరీకరణను సాధించే అవకాశాలు బాగానే కనిపిస్తున్నాయి. కాని ఆర్థిక, ధన, ఆదాయవిధానాలకు సంబంధించి ప్రమాదకరంగా వ్యవహరించాలి. ఆహార ధాన్యాల పంపిణీకి ఒక విధానాన్ని కనుగొనాలి.

విదేశమారక ద్రవ్యం : వ్యాపారం దెబ్బతినడం వల్లను, ఋణాల భారం ఎక్కువ కావడం వల్లను విదేశమారక ద్రవ్య పరిస్థితి క్లిష్టం కావడానికి కారణాలు. రిజర్వులో కొంత తగ్గుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి మరికొంత స్వల్పకాలిక సహాయాన్ని పొందడం అవసరమైంది.

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ పద్ధతులను సుమారు 60 లక్షలమంది దంపతులకు సమకూర్చవలసిన అవసరం ఏర్పడింది. ఇదివరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించి, దేశ సమైక్యత పరిరక్షణకు ఆయన ఎంతో కృషిచేశారని అన్నారు. ప్రగతి మానవతా భావాలు, విజ్ఞత, మర్యాద కలిగిన వ్యక్తి అని అన్నారు.

ఏడు నిమిషాలసేపు, సమావేశమైన రాజ్యసభ హామీజు, ఉపాధ్యాయ, డాక్టర్ ఆనేం వ్యక్తికి సంతాపం ప్రకటించింది. హిందూ, ముస్లిం సమైక్యతకు శ్రీ ఇబ్రహీం చేసిన సేవలను గురించి సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు.

శ్రీ ఉపాధ్యాయను దేశసేవకు బృహదుద్యోగాన్నంగా తమ జీవితం అంకితం చేసుకున్న వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. ముగ్గురు నాయకుల మృతికి సంతాపంగా ఒక నిమిషం సభ్యులు మౌనం పాటించారు.

కొన్ని పత్రాలు, సంయుక్త పరిశీలకసంఘం నివేదిక సభముందు వుంచబడిన తర్వాత సభ నేటికి వాయిదాపడింది.



విచ్ఛిన్న శక్తులు: రాష్ట్రపతి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

స్తోందన్నారు

అయితే సరిహద్దులలో చైనా, పాకిస్తాన్‌ల వల్ల ప్రమాదం యింకా ఉన్నదని రాష్ట్రపతి హెచ్చరించారు.

ఈ ఉభయ దేశాలతోను స్నేహపూర్వక, శాంతియుత సంబంధాలను భారతదేశం కోరుతున్నదనీ, అయితే ప్రాదేశిక సమగ్రత రక్షణకు అవసరమైన త్యాగాలను చేయడానికి మనం కృతనిశ్చయంతో ఉన్నామనీ రాష్ట్రపతి ప్రకటించారు.

భాషా సమస్యపై అల్లర్లు

రాష్ట్రపతి తమ ప్రసంగంలో భాషా సమస్యపై దేశంలో జరుగుతున్న అల్లర్లను, ఆందోళనను ప్రస్తావించి, ప్రభుత్వ భాషా విధానం లక్ష్యం—దేశంలోని వివిధ వర్గాల స్వయం వ్యక్తీకరణకు, సాంస్కృతిక అభివృద్ధికి పూర్తి అవకాశాలనిస్తూ, దేశసమైక్యతను పటిష్టం చేసి, మన ప్రజలలో సమైక్యతను పెంపొందించడమే నన్నారు.

ప్రభుత్వ భాషా విధానాన్ని, కార్యక్రమాలను అమలు చేయడంలో ఎదురయ్యే సమస్యలను సర్దుబాట్ల ద్వారాను, పరస్పర అవగాహన ద్వారాను పరిష్కరించుకోవాలంటూ, భాషా సమస్యపై వివాదాలన్నిటికీ స్వస్తి చెప్పవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

అధికార భాషా చట్టాన్నిగాని, దానికి అనుబంధంగా ఉన్న తీర్మానాన్నిగాని సవరించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదో,లేదో రాష్ట్రపతి ప్రసంగంలో సూచన ప్రాయంగా కూడా లేదు.

రాష్ట్రపతి ఉపన్యాసం లచ్చులో 14 పేజీలు ఉంది.

తమ ప్రసంగంలో రాష్ట్రపతి అంతర్జాతీయ, విదేశ వ్యవహారాలను స్థూలంగా వివరించారు.

"అనేక శతాబ్దాల అనంతరం భారత దేశ ప్రజ ఉత్కృష్టమైన మార్పులలో కూడిన కాలంలో ముందుకు సాగుతోంది. మన ప్రజల అవసరాలను, కోర్కెలను మనం సమానం చెప్పవలసి ఉంది. ఈ సవాలును మనం ఎదుర్కోవాలి. ప్రధాన జాతీయ సమస్యలను పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉంచవలసిందని వివిధ రాజకీయ పార్టీల నాయకులను విజ్ఞప్తి చేశారు.

ధరలు

రాష్ట్రపతి తమ ప్రసంగంలో ఇంకా యీ క్రింది విషయాలను పేర్కొన్నారు:

ధరల స్థిరీకరణను సాధించే అవకాశాలు బాగానే కనిపిస్తున్నాయి. కాని ఆర్థిక, ధన, ఆదాయవిధానాలకు సంబంధించి ప్రమాదకరంగా వ్యవహరించాలి. ఆహార ధాన్యాల పంపిణీకి ఒక విధానాన్ని కనుగొనాలి.

విదేశమారక ద్రవ్యం : వ్యాపారం దెబ్బతినడం వల్లను, ఋణాల భారం ఎక్కువ కావడం వల్లను విదేశమారక ద్రవ్య పరిస్థితి క్లిష్టం కావడానికి కారణాలు. రిజర్వులో కొంత తగ్గుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి మరికొంత స్వల్పకాలిక సహాయాన్ని పొందడం అవసరమైంది.

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ పద్ధతులను సుమారు 60 లక్షలమంది దంపతులకు సమకూర్చవలసిన అవసరం ఏర్పడింది. ఇదివరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించి, దేశ సమైక్యత పరిరక్షణకు ఆయన ఎంతో కృషిచేశారని అన్నారు. ప్రగతి మానవతా భావాలు, విజ్ఞత, మర్యాద కలిగిన వ్యక్తి అని అన్నారు.

ఏడు నిమిషాలసేపు, సమావేశమైన రాజ్యసభ హామీజు, ఉపాధ్యాయ, డాక్టర్ ఆనేం వ్యక్తికి సంతాపం ప్రకటించింది. హిందూ, ముస్లిం సమైక్యతకు శ్రీ ఇబ్రహీం చేసిన సేవలను గురించి సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు.

శ్రీ ఉపాధ్యాయను దేశసేవకు బృహదుద్యోగాన్నంగా తమ జీవితం అంకితం చేసుకున్న వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. ముగ్గురు నాయకుల మృతికి సంతాపంగా ఒక నిమిషం సభ్యులు మౌనం పాటించారు.

కొన్ని పత్రాలు, సంయుక్త పరిశీలకసంఘం నివేదిక సభముందు వుంచబడిన తర్వాత సభ నేటికి వాయిదాపడింది.

ఇంజనీరింగ్ విద్యార్థుల నిరవధిక సమ్మె

హైదరాబాద్, ఫిబ్రవరి 12: తప్పకుండా ఉద్యోగాలిస్తామని అధికారులనుంచి హామీని పొందేందుకు నిరవధికంగా సమ్మె సాగించాలని నిర్ణయించుకున్న నిశ్చవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నేడు సమ్మె ప్రారంభించారు.

రాష్ట్రప్రభుత్వ సర్వీసులలోఉన్న ఇంజనీర్లను పెద్దఎత్తున రిక్రూటు చేయడంపట్ల వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం జరిగేకాలంలో పూర్తిగింపుగా శాసనసభా భవన్‌కు వెళ్లాలని కూడా వారు నిర్ణయించుకున్నారు. (యు. ఎస్. ఐ.)

ఉపాధ్యాయ మృతి దర్యాప్తు

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమాలలో పాల్గొనేవారని అన్నారు. స్వర్గీయ హాఫీజుమహమ్మద్ ఇబ్రహీం భిక్కు సమస్యల పరిష్కారంలో ఎంతో సహనం ప్రదర్శించేవారన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ చరణ్‌సింగ్, శ్రీ బ్రజ్‌మోహన్ సేవలను ప్రస్తుతించారు.

స్వతంత్రపార్టీవర్గం నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా, జనసంఘంవర్గం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయీలు ఉపాధ్యాయమృతిపై దర్యాప్తు జరపాలని కోరారు. సభాపతి శ్రీ సంజీవరెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిలు శ్రీ ఉపాధ్యాయమృతికి సంతాపం తెలుపుతూ, వ్యక్తం చేసిన అభిప్రాయాలలో వారు ఏకీభవించారు.

శ్రీ వాజపాయ్ ఉద్రేకంగా మాట్లాడుతూ, పరిస్థితుల సాక్ష్యాన్నిబట్టి శ్రీ

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన ది 9—2—68 వాడ: ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల టోకు ధరలు క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 202వ్వర పౌనులు సుంచి, బస్తాలు, వస్త్రాలు మినహా ధరలు రూపాయలు, పైసలలో.

1. ధాన్యం:—	నంబరు 55.00	జి. ఇ. బి.—24 55.00	కిచిడి 55.00	ఎస్.కె.కె 55.00	మొవ్వనన్నాలు 55.00
	మొలగొలుకులు 55.00	అక్కుళ్ళు 46.00	నన్నాలు 55.00		
2. బియ్యం:—	నంబరు 86.42	జి. ఇ. బి.—24 86.42	కిచిడి 86.42	ఎస్.కె.కె 86.42	నన్నాలు 86.42
	మొలగొలుకులు 86.42	అక్కుళ్ళు 72.69	నన్నాలు 86.42		

3. వారు:—	1వ రకం	2వ రకం	3వ రకం
విజయనగరం	91.09	85.74	80.38
అముదాలవలస	85.66	78.66	73.33
కలకత్తాలో అస్సాం బాటం		109.85	

4. వేరుశనగ—కాయలు	పప్పు	మూట
విజయవాడ 86.95	125.00	268.70
వంద్యాల 98.00	137.00	256.00
ఆదోని 104.37	139.00	270.00
కడప —	—	—
చిత్తూరు 97.50	135.00	290.00
అనంతపురం 102.00	131.16	272.50
విజయనగరం 97.50	136.00	270.00
అముదాలవలస 102.33	149.00	390.00
మచిలీపట్నం —	—	285.00
తెనాలి 88.20	—	272.50
పెదపరావుపేట —	—	—
గుంటూరు —	—	280.00

5. ఆవాలు:	కందులు	మినుములు	పెసలు	శనగలు
విజయవాడ	125.00	120.00	120.00	150.00
గుంటూరు	130.00	125.00	125.00	147.00
రాజమండ్రి	118.00	120.00	130.00	—
విజయనగరం	132.00	125.00	113.00	160.00
పార్వతీపురం	110.00	130.00	115.00	—
అముదాలవలస	—	110.00	104.00	—
ఒంగోలు	130.00	128.00	130.00	—

6. జీడిపప్పు:	అమెరికన్	ఇండియన్	బద్దలు	ముక్కలు
మోరి	911.11	—	772.72	568.18
చేటుపాలెం	1018.18	909.09	772.72	590.90

7. బెల్లం:	1వ రకం	2వ రకం	3వ రకం
అనకాపల్లి	157.50	137.50	126.00
పిఠాపురం	170.00	150.00	130.00
చిత్తూరు	149.00	130.00	120.00
తాడేపల్లిగూడెం	156.00	140.00	130.00
తణుకు	—	—	—

8. పసుపు:—	కొమ్ములు	దుంపలు
[illegible]	200.00	207.50
[illegible]	192.00	190.00

	లావురకం	సన్నరకం
[illegible] పచ్చిమిర్చి	15.00	25.00
[illegible]	30.00	35.00
[illegible]	28.75	—

	ఎర్రవి	పచ్చవి
[illegible]	—	—

[illegible] అందు:—హిందూపురం	1వ రకం	2వ రకం	చిత్తూరు	తురి
	200.00	150.00	195.00	
[illegible] పొగాకు:(ఉత్తరాది		విజయవాడ:	210.00	

[illegible] నిమ్మకాయలు:(1000కి	పెద్దవి	చిన్నవి
[illegible]వాడ	40.00	30.00
[illegible]	30.00	20.00
[illegible]రు	25.00	—
[illegible]ల్లారు	—	—
[illegible]మండ్రి	—	—

14. ఉల్లిపాయలు:—	బళ్ళారి	వాటు	తిరుపూరు	చిల్లిపాయ
తాడేపల్లిగూడెం	22.50	—	22.50	15.00
హిందూపురం	25.00	20.00	—	—
కడప	17.86	—	—	—

15. బొన్నలు:—తెల్లవి	పచ్చవి
అనంతపురం	54.00	52.00
పెదపరావుపేట	—	—

16. వెయ్యి:—	గుంటూరు	ఒంగోలు
	820.00	850.00

17. మిర్చి:—	జి. 2 1వరకం	జి. 2 2వ రకం	లావురకం	పచ్చవి 1వరకం	2వరకం
గుంటూరు	185.00	165.00	—	—	—
కడప	—	—	170.00		—
తురి	—	—	—	—	—

18. కొబ్బరికాయలు:(1000కి	కొత్తవి	పాతవి
విజయవాడ	390.00	510.00
రాజమండ్రి	425.00	520.00
పాలకొల్లు	390.00	540.00

19. పత్తి:—ముంగారి పొరం జిన్నింగ్ కాకినాడ పి. 216 ఎస్.

ఆదోని (దూది)	140.00	142.00	155.00
ఆదోని (పత్తి)			
పామర్రు (పత్తి)			
గుంటూరు (పత్తి)			

మద్రాసు మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 12 :

వెండి కిలోగ్రాం	రు. 515—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 5—20
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 505.00

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు	రు. 157.50

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడి	రు. 260—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు	103.00

కొబ్బరినూనె

	రు. 102—50
	రు. 102—00
	రు. 102—00

నువ్వుల నూనె

ఆగ్ మార్క్ 17 కిలో	రు. —

చక్కెర

క్వింటాల్ 1కి రు.377 నుంచి 378—00

వేరుశనగ పిండి

70 కిలో బస్తా	రు. 39—50

ఆముదం

100 కిలో గ్రాములు తిరువత్తూరు	రు. 305—00
టోకుధర	రు. 285—00

తణుకులో హిందీ వ్యతిరేక ఆందోళన

తణుకు, ఫిబ్రవరి 12: తణుకులో హిందీ వ్యతిరేక ఆందోళనతిరిగి ప్రారంభమైంది. మొన్న మధ్యే పర్చుప్ హైస్కూల్లో పూర్తిగా సమ్మె జరిగింది. గరల్సు హైస్కూలు బాలికల హైస్కూలులోకూడా సమ్మె జరిగింది. కాని కొద్దిమంది విద్యార్థులు తరగతులకు హాజరైనారు. వారివి పుస్తకాలు లేకుండా మాత్రమే సాయుధ పోలీసుల ఉక్కుటోపీలపైన "హిందీ డౌన్" వివాదాలు విద్యార్థులు వ్రాశారు. (స్వ.వి.)

ఏలూరులో సమ్మె కొనసాగింపు

ఏలూరు, ఫిబ్రవరి 12 : ఏలూరు పి.ఆర్. ఆర్. కళాశాలవిద్యార్థులు, మునిసిపల్ హైయ్యర్ సెకెండరీ పాఠశాల ఇతర ఉన్నత పాఠశాలల విద్యార్థులు నేడుకూడా తరగతులకు హాజరు కాలేదు. (స్వ.వి.)

కృష్ణాజిల్లా మొవ్వ గ్రామంలో క్షేత్రయ్య నృత్య సంగీత కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న "పద్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు

కూచిపూడి నాట్యశాస్త్రం

శ్రీ అక్కినేని నూచన

మొవ్వ, ఫిబ్రవరి 10 : "క్షేత్రయ్య సంగీతానికి, సిద్ధేంద్రుని నృత్యానికి దగ్గర సంబంధం వుంది కనక ఈ సభలో కూచిపూడి నృత్యాన్ని గురించి ప్రస్తావించడం అసందర్భం కాదని భావిస్తున్నాను. కూచిపూడి నృత్యంలో క్షేత్రయ్య పదాల వాడకం కొంత జరుగుతూ వుంది. కూచిపూడి పేరులో అనేక అనుకరణలు ప్రపంచంలో పుంటున్నాయి. అందువల్లనే నిజమైన కూచిపూడి నృత్యం ఏది అన్న అనుమానం ఈనాడు చలామణిలో కలుగుతున్నది" అని పద్మశ్రీ, నటసామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఇక్కడ క్షేత్రయ్య సంగీత నృత్య కళాశాల ప్రథమ వార్షిక సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు :—

"కూచిపూడి నృత్యంలో ఆంధ్రులకు ప్రత్యేకత కలదని అంటున్నారు. నిజమేకావచ్చు. కాని ఈనాడు ప్రచారంలో వున్న కూచిపూడి నృత్యం అనేదానిలో నిజమైన కూచిపూడి బాణి ఏది ? అని నేను ప్రశ్నిస్తున్నాను. కొంత మణిపూరి, కొంత కథాకళి, ఇలాగే అక్కడ చెవుక్కులు, ఇక్కడ దమక్కులు చేర్చి కూచిపూడి నృత్యంగా ప్రచారంలో పెడుతున్నారు. ఇందులో ఆంధ్రుల ప్రత్యేకత అనేది కనిపించడం లేదు. అందువల్లనే చాలకాలంగా కూచిపూడి నాట్యాచార్యులుగా ప్రసిద్ధితో వుంటున్న వారికి నేనొక సూచన చేస్తూ వచ్చాను. మీరంతా ఒకచోట సమావేశం అయి కూచిపూడి నృత్యం సిలబస్ ఒకటి తయారు చేయండి. దానిని పుస్తక రూపంలో నేను అచ్చువేయించి ఇస్తానని చెప్పాను. దాదాపు పదేళ్లుగా ఈ మాటలు చెబుతున్నాను. ఇంతవరకు వారు ఆ పని చేయలేదు. ఈనాడు కూడా నా వాగ్దానం చెల్లించడానికి నేను సిద్ధంగా వున్నాను. కాని వారు ఒకచోట సమావేశం కాలేకపోతున్నారు. ఎందువల్ల ? అనైక్యత వల్లనా ? కొంతవరకు అదీ ఒక కారణమే. బహుశా మరొక కారణం కూడా వుందనుకుంటున్నాను. కూచిపూడి నాట్యాచార్యులలో ఎవ్వరికి వారు తమకు తెలిసినదే నిజమైన కూచిపూడి విద్య అనే భావం వుండివుండవచ్చు. అది పరంపరగా తమకు సంక్రమించినందున, ఇతరులలో దానిని పంచుకొనడం, అందరికీ అందజేయడం వారికి అయిష్టం కావచ్చు. అంటే కొంత స్వార్థం, స్వప్రయోజనం వుండవచ్చు. ఇదే ఇంకా కొనసాగితే, కూచిపూడి నృత్యం అనేది, అసలైన బాణి, చివరకు మిగలకుండా పోతుందనే భయం వారు కలుగుతూ వుంది. అందుకే కూచిపూడి నృత్యానికి సిలబస్ వ్రాయమని ఈ నాట్యాచార్యులను నేను చిరకాలంగా కోరుతున్నాను. ఐకమత్యం, స్వార్థత్యాగం, సంస్కృతి అభివృద్ధివట్ల అభిమానం వున్నప్పుడు ఈ పని సులభంగానే చేసుకోవచ్చు. లలితకళా అకాడమీ వారు కాని, ప్రభుత్వ సంస్కృతీ వ్యవహారాల శాఖవారు కాని దీనికి ప్రయత్నించడం ఎంతైనా అవసరం. కూచిపూడి నాట్యాచార్యులను ఒక సమావేశపరచే బాధ్యతను నేను స్వీకరించను. అందుకు భారం వహించను. వారు రూపొందించి ఇచ్చే సిలబస్‌ను పూర్తిగా ప్రచారంలోకి తీసుకురావడానికి ఇప్పటికీ సిద్ధంగానే వున్నాను."

సినిమాలలో కూచిపూడి పేరుతో జరుగుతున్న నృత్యాలను గురించి వచ్చిన విమర్శలకు శ్రీ అక్కినేని సమాధానమిస్తూ, సినిమా ఒక కళ మాత్రమే కాక, అదొక వ్యాపారమనేది కూడా విస్మరించరాదన్నారు. నాట్యాచార్యులు మనుకొనే వారే అవీ ఇవీ అనుకరిస్తున్నప్పుడు, నటకులూ వున్నవారు జనాకర్షణకోసం కొంత కలగాపులగం చేయడంలో తప్పులేదని, వారు అలా చేస్తారని, చేస్తున్నారనేది అందరికీ తెలుసునని, కనకనే ఈ కారణాన వారిని విమర్శించవలసిన అవసరంలేదని కూడా అన్నారు.

వార్షికోత్సవ సందర్భంగా క్షేత్రయ్య పదాభినయ పోటీలు నిర్వహించబడినవి. ఆ పోటీలలో 12మంది నర్తకీమణులు పాల్గొన్నారు. మొదటి రోజు మహాసభలో శ్రీ చిననత్యం, పెద్దసత్యం, కోరాడ కనిపాదుషా పువ్వాడ శేషగిరిరావు మున్నగు వారు ఉపన్యసించిరి. ఆ రాత్రి శ్రీ కోరాడ బృందంవారిచే నృత్య ప్రదర్శన కావింపబడి మొదటి రోజు కార్యక్రమములు ముగిసినవి.

రెండవరోజున సాయంత్రం మహాసభలో శ్రీ యలమంచిలి వెంకటసుబ్బారావుగారు సభికులకు స్వాగతము పలికిరి. శ్రీ ముదిగొండ లింగమూర్తిగారు అధ్యక్షత వహించిరి. సినీ రచయిత శ్రీ సముద్రాలవారు ప్రారంభోపన్యాసము గావించిరి. సభలో శ్రీ బందా, వేదాంతం సత్యనారాయణశర్మ ఉపన్యసించారు. అనంతరం క్షేత్రయ్య పదాభినయ పోటీలు నిర్వహించబడినవి.

జూనియర్ ప్రథమ బహుమతి రోలింగ్ కప్పు కుమారి శంకరమంచి సరోజ (గుంటూరు), ద్వితీయ బహుమతి కుమారి కె. ప్రభావతి(ఉయ్యూరు),సీనియర్ ప్రథమబహుమతికుమారిమద్దిరాజు సత్యవతి(రాజమండ్రి), రోలింగు కప్పు— ద్వితీయ బహుమతి కుమారి గద్దె లత (తణుకు) పొందారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారిచే బహుమతి ప్రదానము కావింపబడినది. శ్రీ ఎం. ఆర్. కె. ప్రసాదు వందన సమర్పణ గావించారు.

సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభ నిర్ణయాల అమలు

నిర్దిష్ట కార్యాచరణ పథకం రూపొందించ చేయాలని శ్రీ దినేష్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి విషయాల ద్వితీయ మహాసభ తీసుకున్న నిర్ణయాల అమలును పరిశీలిచే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కార్యాచరణకు నిర్దిష్టమైన కార్యక్రమాన్ని సమితి వాణిజ్య సభ రూపొందించాలని దిల్లీయ వాణిజ్య, అభివృద్ధి మహాసభ అధ్యక్షుడు శ్రీ దినేష్‌సింగ్ నేడిక్కడ అన్నారు. ప్రెస్ క్లబ్ విందు సమావేశంలో ఆయన ప్రసంగించి, అనంతరం రత, విదేశ పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

వాణిజ్య, అభివృద్ధి మహాసభలో కొన్ని ప్రతినిధి వర్గాల నాయకులు చేసిన ప్రసంగాలను బట్టి ఈ మహాసభ నిర్దిష్టమైన కార్యాచరణకు నిర్ణయం తీసుకొనగలదన్న ఆశాభావం తనకు కలిగిందన్నారు.

భారత్, సింహళాల మధ్య కొనసాగుతున్న విధంగా, జనము ఎగుమతివిషయంలో భారత్, పాకిస్తాన్‌లమధ్య సహకారాన్ని మీరుసూచిస్తారా అని ఒక పాకిస్తానీ విలేఖరి ప్రశ్నించగా పాకిస్తాన్ ప్రభుత్వం ఇందుకు సిద్ధ పడినచో, ఆ విధంగా చేయగలమన్నదే తమ ఆశాభావమన్నారు.

తూర్పు జర్మనీ, ఉత్తర కొరియాల సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభలో ప్రవేశం కల్పించాలని సోషలిస్టు దేశాలు కోరిన విషయాన్ని ఒక పాకిస్తానీ విలేఖరి శ్రీ దినేష్ సింగ్ దృష్టికి తెస్తూ, ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రవేశాన్నినూచించిన భారత్, పై అంశాన్ని గురించి మహాసభలో అసలు ప్రస్తావించక పోవడానికి కారణమేమిటని ప్రశ్నించారు.

ఈ అంశాలు మహాసభలో చర్చకు రాకుండా చేయాలని భారత్ ప్రయత్నిస్తున్నదని శ్రీ దినేష్‌సింగ్ సమాధాన మిచ్చారు. చైనా, మరికొన్ని దేశాలకు సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభలో ప్రవేశంకల్పించకపోవడంలో కొంత ఆవాస్తవికత కలదని భారత్ గుర్తించిందని, కాని కాలక్రమేణా ఈ అవాస్తవికతలు చక్కబడగలవని తాను భావిస్తున్నానని అన్నారు. రాజకీయ కారణాలపై మహాసభకు అంతరాయం కలిగించడం మనకు ప్రయోజనకరం కాదని ఆయన అన్నారు.

సోషలిస్టుదేశాలవాయకులుచేసినప్రకటనలపై మీ అభిప్రాయమేమి: టని ప్రశ్నించగా, అవి ప్రోత్సాహకరంగా వున్నట్లు ఆయన తెలిపారు.

ఇజ్రేల్ ప్రతినిధి మాట్లాడుతున్నప్పుడు, బరబ్ ప్రతినిధులతోపాటు భారత్ ఎందుకు సభనుంచి వాకవుట్ జరపలేదని ప్రశ్నించగా, భారత్‌కు ఇజ్రేల్‌తో దవుత్యసంబంధాలు లేకపోయినప్పటికీ, ఇజ్రేల్‌ను ఒకరాజకీయ స్వాతంత్ర్యం కల దేశంగా భారత్ గుర్తించిందని అన్నారు. దక్షిణాఫ్రికా విషయంపూర్తిగా వేరని, ఐక్యరాజ్యసమితియే స్వయంగా దక్షిణాఫ్రికామీద ఆంక్షలు విధించవలసిందిగా సభ్య దేశాలను కోరిందని ఆయన చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాల శ్రేయస్సు దృష్ట్యా కూడా వర్తమాన దేశాల ఆర్థికాభివృద్ధి అవసరమని అంతకుముందు శ్రీ దినేష్ సింగ్ చెప్పారు.

'కాశ్మీర్ సమస్యను ప్రస్తావించవద్దు'

షేక్ అబ్దుల్లాకు ప్రధాని స్పష్టీకరణ:

కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: భారత్—పాకిస్తాన్‌ల మధ్య మైత్రిని పెంపొందించే విషయంలో, ఎట్టి పరిస్థితులలోను కాశ్మీర్ సమస్యను తీసుకొనిరాకూడదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి షేక్ అబ్దుల్లాకు స్పష్టం చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయాన్ని నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పినట్లు తెలియవచ్చింది.

పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి భారత ప్రభుత్వం తన శాయశక్తులా కృషి చేస్తోందని, తాను శ్రీ షేక్ అబ్దుల్లాతో చెప్పానని శ్రీమతిగాంధిఅన్నారు. షేక్ అబ్దుల్లా యిటీవల ప్రధానితో సమావేశమైనప్పుడు పై విషయాలను స్పష్టం చేయడం జరిగింది.

కాశ్మీర్ పరిస్థితిలో చెప్పుకు మార్పులు సంభవించాయని, వాటినిచేడగొట్టడానికి ప్రయత్నించక సదవగాహనకు యత్నించవలసిందిగాను, తన వైఖరిపై భారత ప్రజలకు నచ్చజెప్పవలసిందిగాను షేక్‌ను తాను కోరినట్లు ప్రధాని తెలిపారు.

షేక్ తనతో భారత్—పాకిస్తాన్ మైత్రిని గురించి మాట్లాడారని ఆమె చెప్పారు.

టిటో, కోసిగిన్‌లతో చర్చలు

సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో భారత్‌పర్యటనకువచ్చినప్పుడు వారితో తాము జరిపిన సంభాషణలవల్ల రష్యా, యుగోస్లావియాలతో ఆర్థిక సహకారం మరింతగా పెంపొందడానికి వీలుకలిగినదని శ్రీమతిగాంధి పార్లమెంటరీపార్టీకి తెలిపారు.

శ్రీ కోసిగిన్ పర్యటన సమయంలో కొంతమంది సోవియట్ నిపుణులు కూడా యిక్కడకు వచ్చారని, భారత్‌లో తయారయ్యే వస్తువులను రష్యా కొనుగోలుచేసే అంశాన్ని గురించి ఉపయుక్తమైన చర్చలు జరిగాయని ఆమె చెప్పారు.

మార్షల్ టిటో పర్యటన సమయంలో భారత్, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాల మధ్య త్రైపాక్షిక సహకారాన్ని గురించి పునర్పరిశీలన చేయడం జరిగిందన్నారు.

ఇరాన్‌రాజు టర్కిష్ ప్రధాని పర్యటనల గురించి కూడా శ్రీమతి గాంధి ప్రస్తావించి, ఈ దేశాలతో మైత్రీసంబంధాలను మెరుగుపరచుకొనడానికి ఈ సమావేశాలు తోడ్పడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఢిల్లీలో జరుగుతున్న సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభను గురించి ప్రస్తావిస్తూ, సమావేశంలో పాల్గొనడానికి వివిధదేశాల నుంచి వచ్చిన రాజనీతిజ్ఞులు, ఆర్థిక శాస్త్రవేత్తలు, పరిపాలనావేత్తలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోడానికి, భారత్ సరకులను కొనుగోలు చేయడానికి ఆసక్తిని చూపిస్తున్నారని ఆమె అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ యాత్రలను గురించి మాట్లాడుతూ, వియత్నాం సంక్షోభాన్ని నివారించడంలో భారత్ చేస్తున్న కృషిని థాంట్ ప్రశంసించారని ప్రధాని చెప్పారు.

భాషా సమస్య

అమెరికాలో దేశంలో అనుసంధాన భాషగా చేయాలంటూ, మద్రాసు గవర్నర్ నేడిన ప్రసంగం కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో చర్చకు వచ్చింది.

రేడియో

జపాన్ మోడల్ ఆల్‌వర్ల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10 చొ. వాయిదా పద్ధతిలో పొందండి. Prince Traders, P Box 1406, Delhi—6.

"సాహితీ ప్రియ"

ఉజ్జ్వల సచిత్ర మాసపత్రికకు అన్ని చోట్ల డిపాజిట్లు కట్టగల సమర్థవంతులైన ఏజంట్లు కావలెను.
వివరములకు:
మేనేజరు, సాహితీప్రియ.
గుల్జార్‌పేట, అనంతపురం.

ఫోస్‌ఫోమిన్,
శక్తిని వెంపొందించును
ఆకలిని అధికముచేయును
సహనశక్తిని
హెచ్చించును,
శరీరముయొక్క రోగనిరోధక శక్తిని
ఎక్కువ చేయును
అవును —
కుటుంబము అంతటికి
ఫోస్‌ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.
ఫోస్‌ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టివిటమిన్ గ్లిసరోఫోస్ ఫేట్లాగం అతువర్ధని పండ్ల రుచిగల టానిక్.
SQUIBB TT ® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి ఆజమాయిషీ క్రింద మాత్రమే తయారు చేయబడినది. కనుగొనబడిన కనుగొనబడిన కనుగొనబడిన ప్రణాళికతో తయారైనది.
SARABHAI CHEMICALS
shilpi sc 5097 TM

రోడ్డు రవాణా పరిశ్రమకు ఆదాయంపన్నులో రిబేటు

కేంద్ర ప్రభుత్వ పరిశీలకబృందం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 : రోడ్డు రవాణా పరిశ్రమను ప్రాధాన్యతగల పరిశ్రమగా పరిగణించాలని, ఆదాయం పన్ను విషయంలో దానికి 8 శాతం ముదరా యివ్వాలని రోడ్డు రవాణా పరిశీలక బృందం ప్రభుత్వానికి ప్రత్యేకంగా సిఫారసు చేసింది.

ఈ బృందానికి శ్రీ ఆర్. జి. సరయా అధ్యక్షులుగా వున్నారు.

రోడ్డు రవాణా పరిశ్రమ అభివృద్ధికి తగిన విధులను పొందడంలో బస్సుల, తదితర శకటాల యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి, అరువు కొనుగోలు పెట్టుబడి వ్యాపారం గురించి సమగ్ర పరిశీలన జరిపేందుకు భారత ప్రభుత్వం ఈ బృందాన్ని నియమించింది. ఈ బృందం తన నివేదికను కేంద్ర వాణిజ్య, రవాణా శాఖ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావుకు సమర్పించింది.

ఆదాయం పన్నులో లభించే ముదరా మొత్తాన్ని రోడ్డు రవాణా సంస్థలు కొత్త శకటాలను కూడా కొనుగోలు చేయడానికి గాని, పాతవాటి స్థానే కొత్తవాటిని ప్రవేశపెట్టడానికిగాని స్వచ్ఛందంగా వినియోగించాలని బృందం సూచించింది.

మద్రాసు సందలి భారత అంతర్జాతీయ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనలోని ఐటిసి పెవిలియన్‌కు దయచేయండి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad Phone Vijayawada 5667 5226.